సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం | 2 ఫిబ్రవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 102
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం: శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.చవితి మ.12.27, ఉత్తరాభాద్ర తె.4.14, వర్జ్యం మ.2.44 నుంచి 4.14 వరకు రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.21 నుంచి 5.06 వరకు



ఈ బడ్జెట్‌లో ఏఐకు పెద్ద పీట వేశారు నిర్మలా సీతారామన్. దీంతో పాటూ ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. బీమా రంగంలో ఎఫ్‌డిఐలు 100 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు... అలాగే ఏఐ అభివృద్ధికి రూ.500 కోట్లతో 3 ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

BUDGET 2025

# సామాన్యుల బడ్జెట్

- ప్రజల గొంతుని వినిపించిన బడ్జెట్
- మధ్య తరగతి ఉద్యోగులకు బిగ్ రిలీఫ్
- రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు
- మరిన్ని ప్రోత్సాహకాలు, వడ్డీ రహిత రుణాలు
- జాతీయ అణుశక్తి మిషన్ కోసం రూ.20 వేల కోట్లు
- ఏఐ అభివృద్ధికి రూ.500 కోట్లు!
- ఆర్థిక మంత్రి నిర్మల

బడ్జెట్‌లో విద్యా రంగానికి సంబంధించిన కీలక నిర్ణయాలు కూడా ప్రకటించబడ్డాయి. ఐఐటీ పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకోగా, ఐదేళ్లలో 75వేల కొత్త మెడికల్ సీట్లు మరియు 50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్నుల ప్రకటనలు, రిబేట్ సీలింగ్ రూ. 7 లక్షల నుంచి రూ. 12 లక్షలకు పెంచడాన్ని ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బడ్జెట్ ప్రజల గొంతును వినిపించిందని అన్నారు. శనివారం బడ్జెట్ ప్రసంగం తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. రిబేట్ పెంపు కారణంగా ఒక కోటి మంది పన్ను చెల్లింపుదారులు, ఆదాయపు పన్ను చెల్లించరని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. మాది స్పందించే ప్రభుత్వమని, ఫలితంగా జూలైలో నేను ప్రకటించిన ఆదాయపు పన్ను సరళీకరణ ఇప్పటికి పూర్తయింది. వచ్చే వారం బిల్లును తీసుకువస్తాము. కాబట్టి పన్నులతో సహా సంస్కరణల గురించి పని పూర్తి చేశాం అని ఆర్థిక మంత్రి అన్నారు.

> ఈ సంవత్సరం అక్టోబర్ – నవంబర్ నెలల్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో భారీ కేటాయింపులు ఇచ్చింది కేంద్రంలోకి బీజేపీ సర్కారు. గత బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు పెద్దపీట వేసిన కేంద్రం, ఈ బడ్జెట్‌లో ఎన్నికలు జరగబోయే బీహార్‌కు అగ్రభాగాన్ని కేటాయించింది.

6లో

# ఇది ప్రజల బడ్జెట్



- పొదుపు, పెట్టుబడుల్ని పెంచుతుంది
- రైతుల ప్రయోజనాలందించేలా బాసట
- కిసాన్ క్రెడిట్ కార్డ్‌తో రూ. 5 లక్షల సహాయం
- శ్రామిక శక్తికి పన్నురాయితీలు
- కేంద్ర బడ్జెట్‌పై స్పందించిన పీఎం మోడీ

కేంద్ర బడ్జెట్ 2025 ప్రజల బడ్జెట్ అని ప్రధాని నరేంద్ర మోడీ అభివర్ణించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ప్రధాని బడ్జెట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ బడ్జెట్ పెట్టుబడుల్ని పెంచుతుందని, ఇది వికసిత భారత్ లక్ష్యానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు.

6లో

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

- 5 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 26 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## పోలవరం, విశాఖ స్టీల్‌కు భారీ నిధులు

- బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పట్ల హర్షం

2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గోదావరి-బనకచర్లతో
# ప్రతి ఎకరాకు నీళ్లు

- సీమలో ఎన్టీఆర్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే నేను ముందుకు తీసుకెళ్లా
- గత ప్రభుత్వంలో సాగునీటి రంగం నిర్వీర్యం.. త్వరలోనే శ్రీనివాసపురం కెనాల్‌కు టెండర్లు
- గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకుని తిన్నారు
- వివిధ వర్గాల ప్రజలు, ఐటీ ఉద్యోగులతో ముఖ్యమంత్రి ముఖాముఖి
- మే నుంచి రైతు భరోసా
- వంద దేశాల్లో తన అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి

కేంద్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేసి రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. రాయలసీమలో వాణిజ్య పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తాము.



2లో

## వికసిత్ భారత్ వైపు
# కేంద్ర బడ్జెట్



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

వివరాలు-2లో

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు
# తీవ్ర అన్యాయం

### మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం

- కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రతిపాదనలు జీరో
- రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ
- పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సమావేశం



వివరాలు-7లో

## బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా

- జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలు కాపాడలేవు
- అందుకు మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు-7లో

## అంతా ఇంతే!




ప్రజల చేత ఓట్లేయించుకునే బడ్జెట్ అనుకుంటున్నారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నేడే
# బీసీల యుద్ధ భేరి

- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య
- ఇతర రాష్ట్రాల నుండి సైతం బడుగుల నేతలు హాజరు
- తాపీ మేస్త్రి నుండి బిల్డర్ వరకు
- అటెండర్ నుండి ఆఫీసర్ వరకు
- పసికూన నుండి పండు ముసలి వరకు
- రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ కులాల నేతలు ఏకమై ముందుకు
- చిన్నా పెద్దా తేడా లేదు, కాలినడకన, సైకిల్ యాత్ర, బైక్ ర్యాలీలతో వరంగల్ సభకు
- కార్లల్లో, బస్సుల్లో సద్ది మూట గట్టుకొని బీసీ యుద్ధభేరి సభకు భారీగా తరలనున్న బీసీలు



7లో

## బడ్జెట్‌లో తెలంగాణకు
# మొండిచేయి

- తెలుగు కోడలు నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదు
- రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చింది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

7లో

## ఇది సంక్షేమ బడ్జెట్

- మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ రూపకల్పన
- రైతులారా.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్

వివరాలు-7లో

## బుల్లెట్ గాయాలకు
# బ్యాండ్ ఎయిడ్ చికిత్స



- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా
- ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని విమర్శ
- ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్

వివరాలు-7లో



# నిర్మలమ్మ బడ్జెట్

# అదిరింది

## సామాన్యులకు పలు వెసులు బాట్లు

## ఆదాయపు పన్నులోనూ మినహాయింపులు

**బడ్జెట్ వచ్చిందంటే కొన్ని వస్తువులు, రంగాలపై పన్నులు భారం పడితే.. మరికొన్నింటిపై పన్ను భారాలు, ప్రత్యేక రాయితీలు అందుతుంటాయి. దీంతో.. ఆయా రంగాల్లోని ఉత్పత్తులు, సేవలపై ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటుంటాయి. ఈ నేపథ్యంలోనే ఈ సారి బడ్జెట్ లో కేంద్ర విత్తమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ వరాలు, వడ్డింపుల నేపథ్యంలో ఏఏ వస్తువుల ధరలు తగ్గుతాయి, ఏ వస్తువుల ధరలు పెరుగుతాయో తెలుసుకోవాలనే ఆసక్తి అన్ని వర్గాల ప్రజలకు ఉంటుంది. ఈ వివరాలు మీరు కూడా తెలుసుకొండి..**



ం, వడ్డింపుల నేపథ్యంలో ఏఏ వస్తువుల ధరలు తగ్గుతాయి, ఏ ఆరోగ్య సంరక్షణ, ఉత్పాదక రంగాలలో అనేక ముఖ్యమైన ఉత్పత్తులను మరింత చౌకగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ లలో మినహాయింపులు, తగ్గింపులను ప్రతిపాదించింది.

**లైఫ్ సేవింగ్ డ్రగ్స్, మెడిసిన్స్ :** 36 క్యాన్సర్, అరుదైన వ్యాధుల ఔషధాలు : యూనియన్ బడ్జెట్ 2025 క్యాన్సర్ చికిత్సలో, అరుదైన వ్యాధులకు ఉపయోగించే 36 ఔషధాలను ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయించాలని ప్రతిపాదించింది. ఈ చర్యతో రోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, ప్రాణాలను రక్షించే మందులను పేద, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని కేంద్రం ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు.

**37 రకాల ఔషధాలు :** ఆరోగ్య సంరక్షణ రంగానికి మరింత ఉపశమనాన్ని అందిస్తూ అదనంగా 37 ఔషధాలు కూడా %దీజణ% నుంచి కేంద్ర ఆర్థిక మంత్రి మినహాయింపు అందించారు. ఈ తగ్గింపులతో అన్ని వర్గాల వారికి నాణ్యమైన, తక్కువ ధరలోనే ఔషధాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో ముందడుగు అని కేంద్రం తెలిపింది.

**తయారీ రంగానికి మద్దతు**

**క్లిష్టమైన మినరల్స్ :** ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ నుంచి కోబాల్ట్ ఉత్పత్తులు, LEDలు, జింక్, లిథియం-అయాన్ బ్యాటరీ స్క్రాప్, 12 ఇతర కీలకమైన ఖనిజాలను పూర్తిగా మినహాయించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మినహాయింపు ఎలక్ట్రానిక్స్, బ్యాటరీ ఉత్పత్తి వంటి తయారీ పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల ధరను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా.. ఇది అమల్లోకి వస్తే.. ఎలక్ట్రికల్ వాహనాల ధరలు భారీగా తగ్గే అవకాశాలున్నాయి. అలాగే.. పౌర ఫలకాల ధరలు సైతం భారీగా తగ్గి అందరికీ అందుబాటు ధరల్లోకి సోలార్ ప్యానళ్లు వస్తాయని విశ్లేషిస్తున్నారు.

**షిప్‌బిల్డింగ్ రా-మెటీరియల్స్ :** నౌకల తయారీకి సంబంధించిన ముడి పదార్థాలపై కేంద్ర ప్రభుత్వం బేసిక్ కస్టమ్ డ్యూటీ మినహాయించింది. రానున్న పదేళ్ల పాటు ఈ మినహాయింపు కొనసాగుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. దీంతో.. దేశీయంగా భారీ ఎత్తున తయారీ చేస్తున్న నౌకలు, షిఫ్ ల బడ్జెట్ భారీగా తగ్గే అవకాశం ఉంది. ఇది పరోక్షంగా రక్షణ రంగానికి, నౌకా దళానికి సంబంధించిన భారీ నౌకల తయారీ సమయంలో ఉపయోగపడనుంది. మేక్ ఇన్ ఇండియా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని కేంద్రం భావిస్తోంది.

**హస్తకళల వస్తువులు :** దేశంలోని అన్ని ప్రాంతాల్లో విభిన్న రూపాల్లో హస్త కళలు ఉన్నాయి. భారత వైవిధ్యాన్ని, సంస్కృతిని వెల్లడించే ఈ కళలకు అంతర్జాతీయ వేదికలపై ప్రత్యేక స్థానం కల్పించాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగానే.. హస్తకళల ఎగుమతికి మరింత మద్దతునిచ్చేందుకు నిర్ణయించింది. ఈ రంగంలోని ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రకటించింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో హస్తకళలను మరింత పోటీపడేలా చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

**లెదర్ ఉత్పత్తులు**







**వెట్ బ్లూ లెదర్ :** తోలు ఉత్పత్తలకు సైతం కస్టమ్స్ డ్యూటీ నుంచి కేంద్ర ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. ముఖ్యంగా.. తడి నీలి రంగు తోలును బేసిక్ కస్టమ్స్ డ్యూటీ నుంచి పూర్తిగా మినహాయిస్తు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదనలు పార్లమెంట్ ముందు ఉంచారు. తయారీదారులకు ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం ద్వారా తోలు పరిశ్రమకు సహాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

**నిల్వ చేపలు :** చేపల పాశ్చరీపై కస్టమ్స్ సుంకం 30% నుంచి 5%కి తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఈ నిర్ణయంతో ప్రాసెసింగ్, పంపిణీకి మరింత సులువవుతుందని, ఆహారం, వ్యవసాయ రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుందన కేంద్ర మంత్రి వెల్లడించారు.

**ఖరీదైన వస్తువులు :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా అనేక రంగాల్లోని ఉత్పత్తులపై అదనపు భారం పడనుండగా.. పరోక్షంగా ఆయా రంగాల్లోని వస్తువులు, ఉత్పుత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. ఇందులో.. టెక్, మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్లు ఖరీదైనవిగా మారే జాబితాలో ఉన్నాయి

**ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లే :** అనేక ఎలక్ట్రానిక్స్ పై కేంద్ర ప్రభుత్వం పన్నులు పెంచింది. ఇందులో.. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేలపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీని 10% నుంచి 20%కి పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఈ నిర్ణయంతో విదేశాల నుంచి తక్కువ ధరలకే దేశీయ మార్కెట్లోకి అడుగుపెడుతున్న ఉత్పత్తులను క్రమంగా నిరోధించి దేశీయ తయారీదారులకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యం ఉందని కేంద్ర తెలిపింది. ఈ ప్రతిపాదన ద్వారా దేశీయ ఉత్పత్తి దారులకు సమాన అవకాశాలు కల్పించినట్లవుతుందని వెల్లడించింది.

**- బి.వి.రమణ 94407 40015**

## మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట

— రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు
— రూ.12 లక్షలకు మించిన ఆదాయం ఉన్న వారికి శ్లాబులవారీగా పన్ను
— రూ.20 లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25% పన్ను
— రూ.24 లక్షల ఆదాయం దాటిన వారికి 30% శాతం పన్ను
— రూ.16 లక్షల నుంచి 20 లక్షల్లోపు ఆదాయంపై 20 శాతం పన్ను
— ఏ శ్రేణి వారికైనా రూ.4 లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు



## బడ్జెట్లో హైలెట్స్



* క్లీన్టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం
* పరిశ్రమలకు ప్రోత్సాహం కోసం నేషనల్ మానుఫ్యాక్చరింగ్ మిషన్
* రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు
* వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు
* దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు
* సంస్కరణలకు ప్రోత్సాహంగా రాష్ట్రాలకు 5 ఏళ్ల వ్యవధితో వడ్డీ లేని రుణాలు
* జల్ జీవన్ మిషన్ కింద 15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించాం
* ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించేందుకు మరిన్ని నిధులు
* రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు
* పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు
* 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్వాడీ 2.0
* దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ల ఏర్పాటు
* పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం
* బిహార్లో మఖానా బోర్డు ఏర్పాటు
* కంది, మినుములు, మసూర్లను కొనుగోలు చేయనున్న కేంద్రం
* పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం
* కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు. ఇది 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం.
* ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని ప్రకటించిన కేంద్రమంత్రి
* దేశంలో వెనుకబడిన జిల్లాలో వ్యవసాయానికి ప్రోత్సాహం
* గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన. ఇది 1.7కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి.
* ఎంఎస్ఎంఈలకిచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపు
* స్టార్టప్లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు
* బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం
* అధికోత్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్
* 2024 జులై నుంచి వందకుపైగా అధికోత్పత్తి వంగడాలు విడుదల
* పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్
* పత్తి రైతులకు మేలు చేసేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్
* రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్లు కోట్ల రుణాలు
* 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు
* సంస్కరణల అమలు చేస్తే ప్రోత్సాహకాలు
* గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డులు
* ఈ-శ్రమ్ పోర్టల్ కింద నమోదు
* కోటి మంది గిగ్ వర్కర్లకు పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పన
* ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం
* ఎంఎస్ఎంఈలకు వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు
* 27 రంగాల్లో స్టార్టప్లకు రుణాల కోసం ప్రత్యేక కార్యాచరణ
* నమోదు చేసుకున్న సూక్ష్మ సంస్థలకు రూ.5 లక్షలతో క్రెడిట్ కార్డు
* సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు
* ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు
* BNS స్ఫూర్తితో కొత్త ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తాం
* లిటిగేషన్లను తగ్గించేలా ఇన్కమ్ ట్యాక్స్ విధానం
* మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగత పన్ను విధానం
* సీనియర్ సిటిజన్లకు TDS $ినహాయింపు రూ. 50వేల నుంచి రూ. 1లక్షకు పెంపు
* అప్డేటెడ్ ఇన్కమ్ ట్యాక్స్ నమోదుకు నాలుగేళ్లు పొడిగింపు
* ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం FDI లకు అనుమతి

సూర్య
విజయవాడ
ఆదివారం
2 ఫిబ్రవరి 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## అగ్రరాజ్యాన చదువులు, ఉద్యోగాలు మనకి శాపాలేనా?

మరోసారి అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం అమెరికాలో పార్ట్ టైం జాబ్ చేసే భారతీయ విద్యార్థుల పాలిట ఓ శాపంలా పరిణమించింది అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే ట్రంప్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే దాదాపు 18 వేలమందికి పైగా పార్ట్ టైం జాబ్ చేస్తున్న వారిని గుర్తించి ' ఐస్ ' టీం అదుపులోకి తీసుకోవడంతో వేలాదిమంది భారతీయ విద్యార్థులు అమెరికాలో పార్ట్ టైం జాబ్స్ ను వదులుకుంటున్నారు అంటే పరిస్థితి ఎంతటి దయనీయస్థితికి నెట్టి వేయబడిందో మనం ఇట్టే ఊహించవచ్చు.ఇంతకాలం అంతంత మాత్రమే ఆర్థిక స్థోమత వున్న భారతీయులు అమెరికాకు చదువు కోవడానికి వెళ్ళి అక్కడ తమ చదువులకు కావలసిన ఫీజుల కోసమని పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ ఆ వచ్చిన మొత్తంతో ఫీజులు కడుతూ ఎలాగోలా తమ జీవితాలను నెట్టుకొచ్చేవారు.అయితే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందనా అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన నిబంధనలు వారందరికీ ఓ పిడుగుపాటులా మారాయి అనే మాట సత్య దూరం కాదు.అందులో భాగంగా యూనివర్సిటీల్లో చదువుకునే విద్యార్థులు పార్ట్ టైం జాబ్ చేస్తూ పట్టుబడితే ఏకంగా వీసా రద్దు చేస్తామని హెచ్చరించడంతో వారంతా దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు.ఒక విధంగా వారంతా హతుశులు అయ్యారు,తీవ్ర ఆవేదన,ఆందోళనకు గురి అయ్యారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.ఇంతకాలం అమెరికాలో ఉన్నత విద్య చదువుకోవడం అనేది మన విద్యార్థుల కలగా ఉండేది.అంతేకాదు తమ పిల్లలను అప్పు చేసైనా అమెరికా పంపాలని ఎంతో మంది తల్లిదండ్రులు ఆరాటపడుతుంటారు.ఇక సంపన్న కుటుంబాల వారు అయితే సరేసరి, వారంతా తమ పిల్లలను అమెరికాలో చదివించడాన్ని ఓ ప్రతిష్టాత్మకమైన వ్యవహారంగా,ఓ గొప్పతనంగా,ప్రిస్టేజ్ గా భావిస్తూ వుంటారు.కానీ అక్కడికి వెళ్లిన తరువాత మన భారతీయ విద్యార్థులు పడే నానా అగచాట్లు మామూలుగా ఉండవు, అవి వర్ణణాతీతం.యూనివర్సిటీలో ఫీజులు చెల్లించేందుకు తమ వద్ద వున్న డబ్బు చాలక చిన్నా చితక పార్ట్ టైం ఉద్యోగాలు అంటే గ్యాస్ స్టేషన్లలో,సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు తదితర చోట్ల పని చేస్తూ సగటున గంటకు ( 10 డాలర్ల మేర) సంపాదిస్తూ ఎలాగోలా తమ జీవిత నౌకను ముందుకు దొర్లిస్తూ తమ పబ్బం గడుపుకుంటూ వుంటారు.దీన్నిబట్టి మనకు తెలిసి వచ్చే వాస్తవం ఏమంటే ' దూరపు కొండలు నునుపు ' అనే నీతి సామెత ప్రకారం అమెరికాలో చదువులు, ఉద్యోగాలు దూరం నుంచి చూసే వారికి అందంగానూ,గొప్ప గానూ కనిపిస్తూ ఉంటాయి.కానీ వాటి వెనుక మన భారతీయ విద్యార్థులు,యువకులు పడే కష్టానష్టాలు,సాధక బాధకాలు అన్నీ ఇన్నీ కావు.ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా రావడంతో వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటకు వెలుగులోకి వస్తున్నాయి. ఏదిఏమైనా ఇంతకాలం అమెరికాలో చదవడం,ఉద్యోగం చేయడమంటే ఒక గొప్ప స్టేటస్ గా,హోదాగా,ఘనకార్యంగా భావించే విద్యార్థుల తల్లిదండ్రులు అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రాకతో ఇప్పుడు వాళ్లంతా తమ పిల్లలను అమెరికా పంపించే విషయంలో ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకునే పరిస్థితి ప్రస్తుతం వారికి ఉత్పన్నం అవుతున్నది అనే మాట జగమెరిగిన సత్యం.అన్నింటికి మించి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్ ) చేస్తున్న ఓ విద్యార్థికి వారానికి అమెరికాలో 20 గంటల పాటు పనిచేసేందుకు అవకాశం ఉంటుంది.ఈ లెక్కన నెలకు దాదాపు రూ 70 వేలవరకు సంపాదిస్తారు.ఈ సంపాదనతోనే వారు ఇంటి అద్దె,కళాశాల ఫీజు,భోజనం,రవాణా ఖర్చులకు సరిపెట్టుకోవాలి.అంతేకాదు అమెరికాలో ప్రస్తుతం ఒక సింగిల్ బెడ్ రూమ్ అద్దెకు తీసుకోవాలంటే 1,700 డాలర్లు అంటే దాదాపు రూ 1.46 లక్షలు చెల్లించాలి,ఇక మైయింటెనెన్స్ ఖర్చులు అదనం అంటే ఒక విద్యార్థి నెలంతా పార్ట్ టైం జాబ్ చేసిన ఇంటి అద్దె,ఇతర ఖర్చులు నెగ్గుకు రావడం అత్యంత కష్టం,దుర్లభం కూడా.ఏమైనా ఇక నుంచి అలాంటి జాబ్ లు సైతం చేయడం కుదరదు కాక కుదరదు అని ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వం ఖరాకండిగా,తేల్చి చెప్పడంతో ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్న దాదాపు 3 లక్షల మంది భారతీయ విద్యార్థులకు ఈ చేదు వార్త ఓ ఆశనిపాతంలా పరిణమించింది.ఒక విధంగా వారంతా ఇప్పుడు తీవ్ర నిరాశ,నిష్పృహలకు లోనవుతున్నారు అనే మాట సత్య దూరం కాదు.వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని మన దేశ,రాష్ట్ర పాలకులు మన దేశంలోని చదువుకున్న లక్షలాది,వేలాది మంది యువకులకు వారి విద్య అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో ఒక బృహత్తర ప్రణాళికతో ముందు కెళ్ళి వారందరికీ ఉద్యోగ భద్రతను కల్పిస్తే వారందరూ కూడా అమెరికా వెళ్ళి లేనిపోని కష్టాలు కొనితెచ్చుకునే దుస్థితి వారికి తప్పుతుంది.ఇకనైనా ప్రతి ఒక్క భారతీయ విద్యార్థులు,యువకులు అమెరికా చదువులు,ఉద్యోగాలకు స్వస్తి పలికే చర్యలకు నడుం బిగించి,వారంతా ఉన్నంతలో మన భారతదేశంలోనే ఉద్యోగాలు వెతుక్కొని మరీ దర్జాగా బ్రతికేందుకు ఒక గొప్ప ప్రయత్నం గావిస్తే ఎంతో బాగుంటుంది,అంతేకాదు తద్వారా వారంతా మన భారతదేశ కీర్తి, ప్రతిష్టలను మరింతగా పెంచినవారవుతారు,ఇనుమడించినవారవుతారు.జైహింద్! మేరా భారత్ మహాన్



# ఏపీలో బిజెపి బలపడేదెన్నటికి? !

- రాష్ట్రంలో ఎన్డిఏ సర్కారున్నా పార్టీ విస్తరణకు జరగని ప్రయత్నాలు
- ఆర్ ఎస్ ఎస్, వి హెచ్ పి కార్యకర్తలు భారీగా ఉన్నా లేని మనగలిగే పరిస్థితి
- వారిని ఏకత్రాటిపై నడిపే నాయత్వం లేకపోవటం మరో దుస్దితి
- కేంద్ర నుంచి భారీగా నిధులు కుమ్మరిస్తున్నా ఫలితం అనుమానమే
- రాష్ట్ర పార్టీ పగ్గాలు అందుకోలేని జనాకర్షక నేతలు

కైలసాని శివప్రసాద్
9440203999

జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించిన నాటి నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు ,కేంద్ర హోంశాఖా మాత్రిఅమిత్ షా లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపిని పటిష్ట పరచి తద్వారా అధికారంలోకి తీసుకురావాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కానీ వారి ఆశయం మాత్రం ఆశగానే మిగిలిపోవడం గమనార్హం.బిజెపి, యన్.డి.ఏ లకు దశ దిశ నిర్దేశించే కేంద్ర హోం శాఖా అమిత్ షా ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్ర బిజెపి ముఖ్య నాయకులతో విజయవాడలో సమావేశమై బిజెపి రాష్ట్రంలో బలపడేదానికి అనుసరించాల్సిన వ్యూహం గురించి వారికి క్లుప్తంగా వివరించారు. రాష్ట్రంలో బిజెపి బలపడేదానికి జాతీయ బిజెపి నాయకత్వము, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని యన్.డి.ఏ ప్రభుత్వము అన్ని విధాలుగా సంపూర్ణ సహకారం అందిస్తూ ఉంది.

అయినా ఆంధ్రప్రదేశ్ లో బిజెపి అధికారంలోకి రావడం మాట అటుంచి నానాటికీ ఓటింగ్ శాతం పడిపోతూఉండడం చర్చనీయాంశం. దానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బిజెపిని ఏకతాటిపై నడిపి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో నాయకులను ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర నాయకత్వం చిత్తశుద్ధితో కృషి చేయకపోవడము, రాష్ట్ర రాజకీయాలలో ప్రాంతీయ పార్టీల ప్రభావం బలంగా ఉండడము, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర రాజకీయాలలో కుల, ధన, దౌర్జన్యాల ప్రభావం అత్యధికంగా ఉండడము వాటిలో ప్రధానంగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే ఇటువంటి అంశాలను నిశితంగా పరిశీలించిన బిజెపి జాతీయ నాయకత్వం అందుకు తగ్గట్టుగా కూడా వ్యూహాలు అమలు చేసింది. అయినా ఏమాత్రం సత్ఫలితాలు లభించలేదు. బిజెపి జాతీయ నాయకత్వం రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఏకైక కులమైన కాపు కులానికి చెందిన మాజీమంత్రి, సీనియర్ రాజకీయ నేత అయిన కన్నా లక్ష్మీనారాయణ, సీనియర్ బిజెపి నేత సోము వీర్రాజులకు గతంలో బిజెపి రాష్ట్ర నాయకత్వ పగ్గాలు అప్పగించింది. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత జనాకర్షణ కలిగిన దివంగత నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కుమార్తె అయిన మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందరేశ్వరి ప్రస్తుతం రాష్ట్ర బిజెపికి నాయకత్వం వహిస్తున్నారు. దగ్గుబాటి పురందరేశ్వరి గత నాలుగు దశాబ్దాలకు పైగా రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తున్న కమ్మ సామాజిక వర్గ నేత కావడం గమనార్హం. అయినా రాష్ట్రంలో పార్టీలు మారుతున్న మాజీ ప్రజాప్రతినిధులు జనసేన పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారు.

ఆర్థికంగా, సామాజికంగా బలమైన నేపధ్యము ఉన్న నేతలతో పాటూ సుధీర్ఘ రాజకీయ అనుభవము ఉన్న రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు, ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు అనేక మంది ప్రస్తుత రాష్ట్ర బిజెపి లో ఉన్నారు. వీరిలో ఎవరి దారి వారిదే. గత దశాబ్ద కాలంగా వీరిని ఒకే తాటిపై నడపడంలో రాష్ట్ర బిజెపి నాయకత్వం వైఫల్యం చెందడమే దానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. జాతీయ నాయకత్వం ఎంత శక్తి వంతమైనది అయినా రాష్ట్ర నాయకత్వం బలహీనంగా ఉంటే రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి చెందడం అసాధ్యం. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర బిజెపికి ముగ్గురు నాయకత్వం వహిస్తే ముగ్గురూ మూడు పార్టీలకు సానుభూతిపరులుగా ముద్రపడ్డారణడంలో ఎటువంటి సందేహం లేదు.

సైద్ధాంతిక జాతీయ పార్టీగా ముద్రపడ్డ బిజెపిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులే స్వయంగా గ్రూపులు కడుతున్నట్లు గత కొంత కాలంగా బలమైన వార్తలు షికారు చేస్తున్నాయి. పార్టీ పటిష్టతను విస్మరించి పార్టీలో తమ వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునేందుకే వీరు తమ సమయాన్ని వెచ్చించినట్లు ప్రజలలో గుసగుసలు ఉన్నాయి. అదేసమయంలో వీరికి అప్పగించిన బాధ్యతలకు అనుగుణంగా రాష్ట్రంలో పార్టీని పటిష్టపరిస్తేనే జాతీయ నాయకత్వం దృష్టిలో ప్రతిష్ట పెరుగుతుంది అనే విషయం వీరు మరచినట్లు ఉన్నారు. విశ్వహిందూపరిషత్, ఆర్.యస్.యస్ భావజాలాలతో ముడిపడిన పార్టీగా ముద్ర పడ్డ బిజెపికి రాష్ట్రంలో వాస్తవంగా గ్రామ, గ్రామానా కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు ఉండారనేది నిర్వివాదాంశం.

కానీ వీరినందరినీ సమన్వయ పరచుకుని వారిని ముందుకు నడిపి వారికి అండగా నిలబడే నాయకత్వం స్థానికంగా లేకపోవడమే బిజెపి రాష్ట్రంలో ఇంకా బలహీనంగా ఉండడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కనుక రాష్ట్ర పార్టీలోని ముఖ్యమైన నేతలను, ప్రజాప్రతినిధులను ఏకతాటిపైకి తీసుకువచ్చి గ్రామ, మండల, నియోజకవర్గాలకు ఇన్ఛార్జిలను యుద్ధప్రాతిపధికన ఏర్పాటుచేయవలసిన బాధ్యత రాష్ట్ర నాయకత్వం పై ప్రస్తుతం అధికంగా ఉంది. అదేవిధంగా రాజకీయ జీవితం బీజేపీలోనే ప్రారంభించిన వారి మధ్య, ఇతర పార్టీల నుంచి వచ్చి బిజెపిలో చేరిన నేతల మధ్య చిన్నపాటి గీత ఉన్నట్లు వార్తలు వస్తూ ఉండడం కూడా పార్టీ అభివృద్ధికి అవరోధంగా కనిపిస్తూఉంది.

ఇటువంటి వ్యత్యాసాలను పరిగణలోకి తీసుకుని పాత ,కొత్త అనే బేధాలు రాష్ట్ర పార్టీలో తొలిగేటట్లు యుద్ధప్రాతిపధికన చర్యలు తీసుకోవలసిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర బిజెపి నాయకత్వాలపై ఉంది. ప్రస్తుతం రాష్ట్ర బిజెపికి ముగ్గురు పార్లమెంటుసభ్యులు, ఎనిమిది మంది శాసనసభ్యుల బలం ఉంది. వీరిలో ఒకరు కేంద్ర మంత్రిగా, ఒకరు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జాతీయ స్థాయిలో బిసిలకు ఐకాన్ గా ముద్రపడ్డ తెలంగాణాకు చెందిన ఆర్.కృష్ణయ్య రాష్ట్రం నుంచి బిజెపి తరపున రాజ్యసభకు ఇటీవల ఎన్నికయ్యారు. కానీ కృష్ణయ్య ఎన్నికైన నాటి నుంచి ఒక్క పార్టీ కార్యక్రమానికీ ఇంతవరకు హాజరయిన దాఖలాలు లేవు. నరేంద్ర మోడీ, అమిత్ షాల రాష్ట్ర పర్యటనలలో కూడా కృష్ణయ్య కనిపించకపోవడం ఆశ్చర్యకరం. రాష్ట్రం నుంచి కూటమి విజయం సాధించిన 21 పార్లమెంటు స్థానాలు కేంద్రంలో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ 3.0 ప్రభుత్వానికి చాలా కీలకం అనడంలో ఎటువంటి సందేహం లేదు.నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా కేవలం ఏడు నెలల వ్యవధిలోనే రాష్ట్రానికి మూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా కేటాయింపులు చేసింది.

ఈ కేటాయింపుల తరువాత రాష్ట్ర పర్యటనకు వచ్చిన నరేంద్ర మోడీ, అమిత్ షా లకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు బ్రహ్మరధం పట్టడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వానికి నరేంద్రమోడీ ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత రాష్ట్ర బిజెపి నాయకత్వందే. అదేవిధంగా ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులను, ఇతర నాయకులను, కార్యకర్తలను, పార్టీ సానుభూతిపరులను సమన్వయ పరచుకుంటూ రాష్ట్రంలోని వాస్తవ రాజకీయ పరస్తితులకు, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ స్తిరత్వానికి అనుగుణంగా పటిష్టమైన నిర్ధిష్ట ప్రణాళికతో రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు రాష్ట్ర నాయకత్వం చిత్తశుద్దితో కృషి చేసినప్పుడే రాష్ట్రంలో బిజెపికి బలపడే అవకాశం ఏర్పడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# ట్రిలియన్ ఎకానమీ - తెలంగాణా - విదేశీ పెట్టుబడులు

- సిఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన సక్సెస్ అన్నది నిస్సందేహం
- పెట్టుబడి దారులను ఆకర్షించి 1.8 లక్షల కోట్లు తేగలిగారు
- ఇది పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో కన్నా నాలుగు రెట్లు ఎక్కువ కావటం విశేషం
- మరోవైపు సింగపూర్ సంస్థలతోనూ ఒప్పందాలు హర్షణీయమే
- యువతకు మరిన్ని ఉపాధి, ఉద్యోగావకాశాలందటం షురూ

దుర్గం రవీందర్
9346454912

తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వివరించారు. జనవరిలో స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరిగింది.ఈ సదస్సు ఏటా జరుగుతుంది.అక్కడ తెలంగాణా ప్రభుత్వం పెవిలియన్ ఏర్పాటు చేసింది.అందులో సిఎం మరో మంత్రితో అధికారులతో కలిసి కూర్చొని ,మా రాష్ట్రానికి మీరు రండి.భూమిని కేటాయిస్తాము, మొదట పన్నులు రద్దు చేస్తాము. కావల్సినంత కరెంట్ ఉచితంగానో, సరసమయిన దారాకో ఇస్తాము.నీటిని ఇస్తాము. అని చెప్పి పెట్టుబడి దారులను ఆకర్షించారు. మొత్తానికి పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా ఒప్పించారు.ఈ పెట్టుబడులతో దాదాపు 50 వేల ఉద్యోగాలు వస్తున్నాయట. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. పనిలో పనిగా సింగపూర్ కూడా వెళ్ళి ఆ ప్రభుత్వం తో కలిసి పనిచేయడానికి ఒప్పందం చేసుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ జరిగేలా ఒప్పందం చేసుకున్నారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చింది. స్విట్జర్లాండ్కు చెందిన యుబిఎస్ , మల్టీవాక్ గ్రూప్తో ఒప్పందాలు చేసుకున్నారు. హైదరాబాద్ అంటేనే .. బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందట. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్ను కేంద్రంగా మారుస్తామని సి.ఎం.అన్నారు.ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాం. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తాము. ఇది నిరంతర ప్రక్రియ. . ఇది ప్రభుత్వం సాధించిన విజయము. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేసి, పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దు,అని సిఎం వివరించారు. దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి డి.శ్రీధర్బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. విమర్శలను సలహా లాగే తీసుకుంటామన్నారు. 'విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం. వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉంది. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు తెలంగాణ పెవిలియన్కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో మాట్లాడు తున్నారు.అని అధికార పార్టీ వారు వివరిస్తున్నారు. విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది తమ ప్రభుత్వ ప్రయత్నమని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారని ఆరోపించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారని విమర్శించారు.ఏడాదిగా సంపాదించింది విదేశాలో పెట్టుబడిపెట్టడానికే సిఎం విదేశీ పర్యటనలు చేస్తున్నారని ప్రతి పక్షం వారు విమర్శించారు. పదేళ్ళ పాలనలో బిఆర్ఎస్ వారు ఎంత సంపాదించారో



ఏడాదిలోనే రేవంత్ అంత సంపాదించి దానిని పెట్టుబడులుగా మార్చడానికే విదేశీ పర్యటనలని వామ పక్షియులు విమర్శించారు. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు అంటే (బిఆర్ఎస్,బిజేపీ వారు) దుష్ప్రచారం చేశారు. కానీ ఇన్వెస్టర్లు మాపై విశ్వాసం ఉంచారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో... వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం,అని సిఎం వివరించారు. "తెలంగాణ పురోభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలను మనస్ఫూర్తిగా స్వాగతిద్దాం. పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తున్నందుకు గర్వపడాలి. తెలంగాణ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ అంకితమవ్వాలి ". అని ప్రభుత్వ వర్గాల వారు అంటున్నారు. " హైదరాబాద్ నగరాన్ని గొప్పగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు..." ఇలా అనేక విధాలుగా హైదారాబాద్ ను ,తెలంగాణను అభివృద్ది చేస్తామనే ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ సదస్సు వేదికగా ఆవిష్కరించారు. 'కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్' అన్న అంశంపై దావోస్లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన సదస్సులో, 'రీ ఇమేజింగ్ అర్బన్ మొబిలిటీ%-%ట్రెండ్స్, ఇన్నోవేషన్స్ అండ్ ఆపర్చునిటీస్%-%2030 అండ్ బియాండ్' అన్న అంశంపై భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), హెచ్ఎంసీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులోను తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలు, లక్ష్యాలను బడా పారిశ్రామిక వేత్తల ముందు ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. దేశాన్ని ఐదు ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి సంకల్పానికి తెలంగాణ వంతుగా నిలబడతామనీ మూడు రోజుల దావోస్ పర్యటనలో రేవంత్రెడ్డి చెప్పినందు వల్లనే పెట్టు బడులు వచ్చాయని ప్రభుత్వసమాచార శాఖ వివరించింది. ఏడాదిగా ప్రభుత్వ అనుకూల విధానాలే దీనికి కారణం' అని వారు అన్నారు. పెట్టుబడి పెట్టె వారు ప్రభుత్వాల నుంచి లభించే ప్రోత్సాహకాలు, ఇక్కడి మానవ వనరులు,ముడి సరుకు,పన్నులు,మార్కెట్ అవకాశాలు,లాభాలు ఇలా అనేక అంశాలను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి పెడతారు.తమ ఏడాది పాలనలో ఏకంగా రూ.2,19,182 కోట్ల మేరకు పెట్టుబడులు వచ్చాయి, దీనిపైన చర్చకు సిద్ధమా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు కాంగ్రెస్ వారు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వచ్చిన పె ట్టుబడులు కేవలం రూ.25,750 కోట్లు మాత్రమేనని టీపీసీసీ చీఫ్మహేశ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో 2019 వరకూ వచ్చిన పెట్టుబడులు సున్నా. 2020లో రూ.500 కోట్లు, 2022లో రూ.4,250 కోట్లు, 2023లో రూ.21 వేల కోట్లు.. వెరసి పదేళ్లలో కేవలం రూ.25,750 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కాంగ్రెస్ ఏడాది పాలనలో.. 2024 జనవరిలో జరిగిన దావోస్ సదస్సులో రూ.40,232 కోట్లు, తాజా సదస్సులో రూ.1,78,950 కోట్ల మేరకు వివిధ కంపెనీలతో పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి.దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు%-%2025లో గత ఏడాదితో పోలిస్తే తెలంగాణకు నాలుగు రెట్లు అధికంగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ఆసక్తి చూపించాయని ప్రభుత్వం వెల్లడించింది.వై.ఎస్.ఆర్ టైంలో కూడా భూముల సంతర్పణ జరిగింది.ఇక కేసిఆర్ లక్ష ఎకరాల పైగా ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు.అవి ఎవరి భూములు ఎవరికి ఇస్తున్నారు. ఎవరయినా లాభాం వస్తుంది అంటేనే పెట్టు బడి పెడతారు. ఇక్కడి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,ఇక్కడి వనరులను సద్వినియోగం చేయాలని,ఈ ప్రభుత్వానికి లాభాం చేయాలని ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టారు కధా ? ఇలాంటి సందర్భంలో పోయిన భూములు ఎన్ని ?,వచ్చిన పెట్టుబడులుఎన్ని ,దక్కిన ఉద్యోగాలు ఎన్ని ,తెలంగాణకు ఎంత లాభం చేకూరిందో సమీక్షించాలి కదా ?తమిళనాడు,మహా రాష్ట్రకేరళ,బెంగాల్ లో ఆ రాష్ట్రాలకు సంబంధించిన ఏదైనా ఒక సమస్య తెరమీదకొస్తే ఆ రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ ఒకే వేదికపైకి వస్తాయి. తెలంగాణలోనూ ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పునర్నిర్మాణంలో కలిసి రావాలని, అనుభవంతో కూడిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రతిసారీ అంటున్నారు.కానీ ఇక్కడ చివరికి రాజకీయాలు రెడ్డి,వెలమ గొడవగా మారి వికృత రూపాన్ని సంతరించుకుంటున్నాయి. సందట్లో సడే మియాలా మధ్య లో బిజేపి వారు రాష్ట్రంలో అధికారానికి రావాలని వారి యత్నాలు వారు చేస్తున్నారు.మెదక్ తో సహా పలు జిల్లాల్లో అగ్గువకు భూములు కొని సోలార్ పవర్ ప్లాంట్ లు పెట్టిన కేసుల్లోఆ భూముల యజమానులు నిజంగా అక్కడే వాచ్ మెన్ అయిన వైనం చూస్తే కళ్ళు చెమ్మగిల్లుతాయి. రెవెన్యూ శాఖ వారు మండలాల వారీగా పరాదీనం అవుతున్న భూముల పై ప్రత్యేకంగా నివేదిక తయారు చేస్తే భాగుంటుంది.ఈ విషయాన్ని సన్నిహితులు ఎవరయినా ముఖ్య మంత్రి చెవిన వేస్తే భాగుంటుంది.భూములను ఎరగా చూపి వీరు తెచ్చే ఒక్క రూపాయి కూడా తెలంగాణాకు అవసరం లేదు.భూమి కాకుండా వీరి దగ్గర పెట్టుబడులను ఆకర్శించే అంశం ఇంకోటి ఏదయినా ఉంటే చెప్పండి.ఈ భూముల చెర 1920 ల నుండి జరుగుతూనే ఉంది.1030ల్లో వచ్చిన ముషీరాబాద్ పారిశ్రామిక వాడ లో భూములన్నీ ఉత్తరాది వారి సొంతమయ్యాయి.వారి మూడో తరం వారు వాటిని ఇప్పుడు అమ్ముకుని కోట్లు సంపాదిస్తున్నారు.సీమాంధ్ర రాజుల కంపెనీ బి,ఇ ఈ వాడలోనే ఉన్నది.అందులో ఎంత మంది తెలంగాణా ఉద్యోగులున్నారో గమనిస్తే సరిపోతుంది కదా ?అలాగే సన్నత్ నగర్ పారిశ్రామిక వాడ,ఉప్పల్ పారిశ్రామిక వాడ,బాలా నగర్ ,పఠాన్ చెరువు,పోలే పల్లి సెజ్,జహీరా బాద్ నింజ్ ,జీనోమ్ వ్యాలీ,ఫార్మా సెజ్,హైటెక్ సిటీ,. ఇలా దేనిని గమనించినా జరిగింది ఏమిటో,ఏమీ జరుగుతున్నదో,ఏమీ జరగ బోతుందో అర్థం అవుతుంది.విషాదం ఏమిటంటే ప్రతి సంధర్భం లో సగటు తెలంగాణా వాడు నష్ట పోతున్నాడు.తెలంగాణా నష్ట పోతున్నది.

# సామాజిక అసమానతలు రూపుమాపడానికి గళమెత్తిన గద్దర్

డా.జి. వెన్నెల గద్దర్,
చైర్ పర్సన్, తెలంగాణ సాంస్కృతిక సారథి

ప్రజా వాగ్గేయ కారుడు, ప్రజా కవి, కళాకారుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపు తెచ్చిన ఆ గొంతు శాశ్వతంగా మూగబోయి పద్దెనిమిది నెలలయింది. గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు, మెదక్ జిల్లా తూప్రాన్కు చెందిన లచ్చుమ్మ, శేషయ్య దంపతులకు జనవరి 31 న 1949లో ఆయన జన్మించారు. దాదాపు అరవై వసంతాలు పైగా ప్రజలతో మమేకమై ఎన్నో ప్రజా ఉద్యమాలకు తన మాట పాట ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడు. నక్సల్బరీ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత బహుజన ఉద్యమం, సాంస్కృతిక ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో తన పాటలతో ప్రజా జీవితాలను ప్రభావితం చేశారు. ప్రభుత్వాలను కదిలించారు. బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో పోతావ్ కొడకో నైజాము సర్కరోడా అని రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచన కొరకు గళమెత్తారు. 1980 లో చాల ఇళ్లల్లో భద్రం కొడుకో నా కొడుకో కొమరన్న పాట, మదన సుందరి, భారత దేశం భాగ్య సీమ రా సకల సంపదలు గల్ల దేశమున దరిదరమెట్లుందో నాయన, నీతి గల్ల మన దేశంలో న అవినీతెందుకు పెరిగిపోయార పాట . చుండూరు దళితుల ఊచకోత వ్యతిరేకంగా, జ్ఞానం ఒక్కరి సొత్తు కాదన్న అది సర్వ జాతుల సంపదోరన్న, దళిత పులులమ్మా అనే పాట తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాడిన 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా..' పాట ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. నిజామాబాద్, హైదరాబాద్లో గద్దర్ విద్యాభ్యాసం చేశారు. 1975లో కొద్ది కాలం కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాడిన 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా.. పోరు తెలంగాణమా' పాట ఎంతటి ప్రభావం చూపిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉద్యమం అప్పటిదాకా ఒక ఎత్తు. ఆ పాట తర్వాత మరొక ఎత్తుగా కొనసాగింది. గద్దర్ ఆట పాట కోట్లాది మందిని కదిలించింది. ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. 'అమ్మా తెలంగాణమా..', 'బండెనక బండి కట్టి..', 'భద్రం కొడుకో..', 'మదనాసుందరి', 'అడవి తల్లికి వందనం' ఇలాంటి వందలాది పాటలతో ప్రభావం చూపారు. గద్దర్. జనం గోస తన పాటల ద్వారా వినిపించారు. గద్దర్ ఒక సంచలనం, గద్దర్ పిలుపు ఒక ప్రభంజనం, గద్దర్ పాట విని రోమాలు నిక్కబొడుచుకొని వారు ఉండరు. కొన్ని వేలమంది ఉద్యమం బాట పట్టారు. 'నీ పాదం మీద పుట్టుమచ్చనై పాటకు'కు నంది అవార్డుకు ఎంపికయ్యారు గద్దర్. కానీ, నంది అవార్డును స్వీకరించేందుకు తిరస్కరించారు.పీపుల్స్ వార్, మావోయిస్టు ఉద్యమం, తెలంగాణ ఉద్యమాల్లో తన గొంతు వినిపించారు గద్దర్. తన గళంతో కోట్లాది మంది ప్రజలను ఉత్తేజపరిచారు. దేశంలో దళితుల హత్యలపై గద్దర్ అవిశ్రాంతంగా పోరాటం చేశారు. నకిలీ ఎన్కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. అమరవీరుల కుటుంబాలకు చేయూత నిచ్చేవారు. పీపుల్స్ వార్ పార్టీ క్యాడర్ రిక్రూట్మెంట్ తన పాటల ద్వారా ప్రభావితం అయ్యింది. చాలామంది సానుభూతిపరులు, పౌర ప్రజాసంఘాలు, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, దళిత బహుజన సంఘాలలో సాంస్కృతిక విప్లవం తెచ్చిన వ్యక్తి. ఆయన పాటలతో ఉత్తేజమై ఎందరో నక్సల్ ఉద్యమంలో చేరారు. ఈ క్రమంలోనే 1997 ఏప్రిల్ 6న గద్దర్పై హత్యాయత్నం జరిగింది. నాడు మరణం అంచుల దాకా వెళ్ళి, ప్రాణాలతో బయటపడ్డారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. భావజాల వ్యాప్తి కోసం ఊరూరా తిరిగి బుర్రకథలతో ప్రచారం చేసే వారు. అలా ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి. నరసింగరావు.. భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో బి. నరసింగరావు ప్రోత్సాహంతో గద్దర్ 'ఆపర రిక్షా' పేరుతో తన మొదటి పాట రాశారు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. రాజ్యాంగ సంక్షోభానికి వ్యతిరేకంగా, సామాజిక తెలంగాణ స్వప్నం నెరవేరలేదని, ఎంతో కాలంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం కొందరి చేతుల్లో ఉందని వాపోయేవాడు. తాను జీవించి ఉన్న చివరి రోజులలో సామాజిక సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని గ్రహించి కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభలలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పట్ల వల్లమాలిన అభిమానం. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో



పాల్గొన్నారు, పౌర ప్రజా సంఘాలతో మమేకమై భారత్ బచావో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఉరేగించినా, ఢిల్లీ లో దేశానికి పతకాలు సాధించిన రేజిలర్లు పై లైంగిక వేధింపులు జరిగినా, బిల్కిస్ బాను రేప్ కేసులో నిందితులను క్షమాభిక్ష ప్రసాదించినా మాకు సంబంధించిన విషయాలు కావని మౌనం పాటిస్తున్న పార్టీలు చివరికి గద్దర్ ను భౌతికంగా నిర్మూలించేందుకు దాడులు జరిపిన పార్టీలు సైతం గద్దర్ ని కొనియాడుతున్నారు. అలాగే ఒక విప్లవకారుడి చివరి అంతిమ యాత్రలో ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అరుదైన వ్యక్తి గద్దర్. ప్రాంతాల మధ్య అంతరాలను వెనుకుబాటుతనాన్ని గట్టిగా వ్యతిరేకించారు. సమాజ పురోభివృద్ధికి ప్రతిబంధకాలు అవిద్య అజ్ఞానం మూఢనమ్మకాలు మతోన్మాదం అస్లీలత అని భావించి ప్రజలలో తన ఆట పాట ద్వారా ప్రజలను ఆలోచింప చేసి భావ విప్లవం తెచ్చిన మహానుభావుడు. 2023 జనవరిలో రాయలసీమ ప్రజా సంఘాల వేదిక లో ప్రసంగించారు. నీళ్ల నిధులు ప్రాంతీయ అసమానతలు తుదముట్టించడానికి లౌకిక ప్రజాతంత్ర ఉద్యమానికి బాసటగా నిలిచారు. రాయలసీమ పట్ల ప్రత్యేక అభిమానం. ముప్పై సంవత్సరాల క్రిందట మహాబోధి విద్యాలయం ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు విద్యా ప్రదానం చేశారు. పాఠశాలలో తల్లితండ్రులు కోల్పోయిన వారికి,సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉచిత విద్య అందించారు. గుమ్మడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు నేలపైన ప్రజాకళలు ఉన్నంత వరకు గద్దర్ పాట సజీవంగా ఉంటుంది.

సూర్య
విజయవాడ
ఆదివారం
2 ఫిబ్రవరి 2025


# ఎంఎస్ఈలు, స్టార్టప్లకు రూ.20 కోట్ల వరకు రుణాలు

న్యూఢిల్లీ : దేశంలో పెట్టుబడులతో పాటు స్టార్టప్ లకు కేంద్రం ఊతమిచ్చింది. ఈసారి చిన్న తరహా, స్టార్టప్లపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి బడ్జెట్ లో వరాలు ప్రకటించింది. వారి కోసం ప్రత్యేక ఫండ్ ఇవ్వనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఎంఎస్ఈలు, స్టార్టప్ల 20 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వారికి ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ఎంఎస్ఎంఈ రుణం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు కేంద్రం రుణాలు ఇస్తామని తెలిపింది. వీటితో పాటు డెయిరీ, ఫిషరీకి రూ.5 లక్షల వరకు రుణం ఇవ్వనుంది. మరోవైపు

## దేశంలోనే అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థగా పోస్టాఫీస్‌లు

అస్సాంలోని నామ్రూప్లో యూరియా ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించి, వారి కాళ్ల మీద నిలబడేలా ప్రోత్సహించేందుకు స్టార్టప్లకు రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించింది.

తోలు పథకం ద్వారా 22 లక్షల మందికి ఉపాధి లభించనుంది. భారతదేశాన్ని టాయ్ హబ్గా మారుస్తామని కేంద్ర మంత్రి నిర్మలమ్మ చెప్పారు. బొమ్మల తయారీ కోసం జాతీయ ప్రణాళిక రూపకల్పన చేస్తామన్నారు. అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థ పోస్టల్ శాఖ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోస్టల్ శాఖను మార్చడానికి తాము సిద్ధమని చెప్పారు. దానిని దేశంలోనే అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు బడ్జెట్లో ప్రతిపాదించింది.




# సామాన్యుల బడ్జెట్

- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ● మధ్య తరగతి ఉద్యోగులకు బిగ్ రిలీఫ్..
- రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ● మరిన్ని ప్రోత్సాహకాలు, వడ్డీ రహిత రుణాలు
- జాతీయ అణుశక్తి మిషన్ కోసం రూ.20 వేల కోట్లు ● ఏఐ అభివృద్ధికి రూ.500 కోట్లు!



న్యూఢిల్లీ: 025 కేంద్ర బడ్జెట్లో ఆదాయ పన్నుల ప్రకటనలు, రిబేట్ సీలింగ్ రూ. 7 లక్షల నుంచి రూ. 12 లక్షలకు పెంచడాన్ని ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బడ్జెట్ ప్రజల గొంతును వినిపించిందని అన్నారు. శనివారం బడ్జెట్ ప్రసంగం తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. రిబేట్ పెంపు కారణంగా ఒక కోటి మంది పన్ను చెల్లింపుదారులు, ఆదాయవు పన్ను చెల్లించరని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. మాది స్పందించే ప్రభుత్వమని, ఫలితంగా జూలైలో నేను ప్రకటించిన ఆదాయవు పన్ను సరళీకరణ ఇప్పటికి పూర్తయింది. మేము వచ్చే వారం బిల్లును తీసుకువస్తాము. కాబట్టి పన్నులతో సహా సంస్కరణల గురించి పని పూర్తి చేశాం అని ఆర్థిక మంత్రి అన్నారు. పన్ను స్లాబులను వివరించేందుకు నిర్మలా సీతారామన్ రెండు ఉదాహరణలను చెప్పారు. రూ. 12 లక్షల వరకు సంపాదించే వారు ఎలాంటి ఆదాయవు పన్ను చెల్లించరు. ఇది మునుపటి నిర్మాణం నుంచి గణనీయమైన మార్పుని సూచిస్తుంది. గతంలో వారు రూ. 60,000 నుంచి రూ. 80,000 మధ్య చెల్లించాల్సి వచ్చేది. రూ. 8 లక్షలు సంపాదించే వ్యక్తులు 2024-25 పన్నుల ప్రకారం రూ. 30,000 చెల్లించారు. ప్రస్తుతం పన్ను స్లాబుల్లో మార్పుల వల్ల వారు రూ. 20,000 మాత్రమే చెల్లిస్తారని, రూ. 10,000 పొదుపు అవుతుందని చెప్పారు.

సవరించిన కొత్త పన్ను స్లాబులు అధిక సంపాదనదారులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని ఆమె అన్నారు. ఉదాహరణకు రూ. 24 లక్షలు అంతకన్నా ఎక్కువ సంపాదించే వ్యక్తులు పాత వ్యవస్థ కింద కనీసం రూ. 4.1 లక్షలు పన్నులు చెల్లిస్తారని, సవరించిన దాని ప్రకారం.. వారు రూ. 3 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, అంటే రూ. 1.1 లక్షల్ని పొదుపు చేసుకోవచ్చని అన్నారు. ఫలితంగా పన్ను స్లాబుల పునర్నిర్మాణం ద్వారా మధ్యతరగతి వినియోగదారుల చేతుల్లోకి గణనీయమైన డబ్బు చేరుతుందని చెప్పారు. సీనియర్ సిటిజన్లకు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 1 లక్షకు రెట్టింపు చేస్తామని అన్నారు.భారతదేశం అణుశక్తి ఉన్న దేశంగా మారనుంది..ఈ మేరకు భారత ప్రభుత్వం 20 వేల కోట్ల నిధిని ప్రారంభించింది . ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈ మేరకు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అణు రంగానికి నిధిని తెరిచారు. ఇప్పుడు భారతదేశం కొత్త అణు కేంద్రంగా ఉద్భవిస్తుందన్నారు

### రూ.20 వేల కోట్లతో న్యూక్లియర్ ఎనర్జీ మిషన్



చిన్నస్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్ను ప్రారంభిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో చెప్పారు. ఇందు కోసం రూ.20 వేల కోట్లతో న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ పరిశోధనా విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 2047 కల్లా కనీసం 100 గిగావాట్ల అణు విద్యుత్ను అభివృఎద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు నిర్మలా సీతారామన్. ఇంకా ప్రైవేట్ రంగంలో క్రియాశీలక భాగస్వామ్యం కోసం అణుశక్తి చట్టానికి, అణుశక్తి పౌర బాధ్యత చట్టానికి సవరణలు చేస్తామని నిర్మలా స్పష్టం చేశారు.

### ఏఐకు పెద్ద పీట ...




2025 బడ్జెట్లో ఏఐ కు పెద్ద పీట వేశారు నిర్మలా సీతారామన్. దీంతో పాటూ ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. బీమా రంగంలో ఎఫ్డిఐలు 100 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు... అలాగే ఏఐ అభివృఎద్ధికి రూ.500 కోట్లతో 3 ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో మనదేశం సాంకేతిక, విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నాలలో భాగంగా ఈ మొత్తం కేటాయించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో మూడు ఎక్సలెన్స్ కేంద్రాలను ప్రారంభించనున్నట్టు తెలిపారు.

### రూ.50.65 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్ సమగ్ర స్వరూపం

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తంగా రూ.50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ.రూ.34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ.16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు. బడ్జెట్ 2025-26 సమగ్ర స్వరూపం కింది విధంగా ఉంది.

బడ్జెట్ 2025-26 సమగ్ర స్వరూపం
రెవెన్యూ వసూళ్లు రూ.34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ.28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ.5,83,000 కోట్లు
మూలధన వసూళ్లు రూ.16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ.29,000 కోట్లు
ఇతర వసూళ్లు రూ.47,000 కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ.15,68,936 కోట్లు
మొత్తం ఆదాయం రూ.50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ.50,65,345 కోట్లు
రెవెన్యూ ఖాతా రూ.39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ.12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ.4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ.11,21,090 కోట్లు
వాస్తవ మూలధనవ్యయం రూ.15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ.5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ.96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ.15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ.2,92,598 కోట్లు

### రైతులకు పథకాలు...



ఈ బడ్జెట్లో గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయానికి కూడా గణనీయమైన నిధులు కేటాయించారు. హోంశాఖకు కూడా భారీగా నిధులు కేటాయించడం గమనార్హం. ప్రధానంగా, పట్టణాభివృఎద్ధి, విద్యా, ఆరోగ్య, ఐటీ, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఈసారి బడ్జెట్లో మరింత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కేటాయింపుల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృఎద్ధి, వ్యవసాయ రంగంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కిషాన్ క్రెడిట్ కార్డ్సా రా రైతులకు ఇవ్వబడే లోన్ల పరిమాణం రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచినట్లు ప్రకటించారు. దీంతో రైతులకు మరింత ఆర్థిక సాయం అందే అవకాశం ఉంది.

### గిగ్ వర్కర్ల కోసం ఆరోగ్య బీమా:




గిగ్ వర్కర్లకు (ఫ్రీలాన్స్ వర్కర్లు) ప్రత్యేకంగా ఆరోగ్య బీమా సదుపాయం, గుర్తింపు కార్డులు, ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు అవకాశం కల్పించేందుకు ఈ బడ్జెట్లో నిర్ణయం తీసుకున్నారు. పీఎం జన్ ఆరోగ్య యోజన కింద 1 కోట్ల గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా అందించేందుకు ప్రభుత్వం కృషి చేయనుంది.

### విద్య రంగంలో మార్పులు...



బడ్జెట్లో విద్యా రంగానికి సంబంధించిన కీలక నిర్ణయాలు కూడా ప్రకటించబడ్డాయి. ఐఐటీ పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకోగా, ఐదేళ్లలో 75వేల కొత్త మెడికల్ సీట్లు మరియు 50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు. 22 పర్యాటక ప్రాంతాలలో అభివృఎద్ధి చర్యలు చేపడతారు.

### ఉడాన్ పథకం, రవాణా...




ఉడాన్ పథకాన్ని మరింత విస్తరించి, 120 కొత్త రూట్లలో అమలు చేయనున్నారు. అలాగే, ఈవీ బ్యాటరీ పరిశ్రమకు ప్రోత్సాహకాలు, క్లీన్టెక్ మిషన్ కూడా ప్రకటించారు.

### మరింత ప్రోత్సాహకాలు, వడ్డీ రహిత రుణాలు...




రాష్ట్రాలకు రూ. 1.5 లక్షల కోట్ల రుణాలు, మూలధన వ్యయాల కోసం 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు, అలాగే వివిధ రంగాల ప్రగతికి ప్రోత్సాహకాలు అందించేందుకు పథకాలు ప్రకటించబడ్డాయి.

### పేదరిక నిర్మూలన లక్ష్యం:



2025 బడ్జెట్లో వికాస్ భారత్ లక్ష్యంతో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించబడింది.

### డిజిటల్ శిక్షణ...



అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.

### ప్రపంచ తయారీ అవకాశాల కోసం




5 నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్మలా ప్రకటించారు. ప్రపంచ తయారీ అవకాశాల కోసం అవసరమైన నైపుణ్యాలతో భారతీయ యువతను సన్నద్ధం చేయడంపై దృఎష్టి సారించామని చెప్పారు. ఇంకా టెక్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భారత్ పాత్రను దృఎష్టిలో పెట్టుకుని దాదాపు 6500 మంది అదనపు విద్యార్థులకు ఐఐటీలలో మౌలిక సదుపాయాలు విస్తరించేలా ప్రభుత్వం యోచిస్తోందని పార్లమెంట్ ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.

## రూపాయి రాక...

ఇన్కమ్ ట్యాక్స్ 22 పైసలు
ఎక్సైజ్ డ్యూటీ 5 పైసలు
అప్పులు, ఆస్తులు 24 పైసలు
పన్నేతర ఆదాయం 9 పైసలు
మూలధన రశీదులు 1 పైసలు
కస్టమ్స్ ఆదాయం 4 పైసలు
కార్పొరేషన్ ట్యాక్స్ 17 పైసలు
జీఎస్టీ,ఇతరపన్నులు 18 పైసలు




## రూపాయి పోక..

పెన్షన్లు 4 పైసలు
వడ్డీ చెల్లింపులు 20 పైసలు
కేంద్ర పథకాలు 16 పైసలు
ప్రధాన సబ్సిడీలు 6 పైసలు
డిఫెన్స్ 8 పైసలు
రాష్ట్రాలకు తిరిగి చెల్లించే ట్యాక్సు 22 పైసలు
ఫైనాన్స్ కమిషన్కు చెల్లింపులు 8 పైసలు
కేంద్ర ప్రాయోజిక పథకాలు 8 పైసలు
ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఖర్చులు 8 పైసలు




# ఇది ప్రజల బడ్జెట్



న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్ 2025 ప్రజల బడ్జెట్ అని ప్రధాని నరేంద్ర మోడీ అభివర్ణించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ప్రధాని బడ్జెట్ ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ బడ్జెట్ పెట్టుబడుల్ని పెంచుతుందని, ఇది వికసిత భారత్ లక్ష్యానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. రూ. 12 లక్షల వరకు ఆదాయపన్ను లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ.. ఈ బడ్జెట్ ప్రజల పొదుపుని పెంచుతుందని చెప్పారు. ఈ బడ్జెట్లో, సంవత్సరానికి రూ. 12 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను రహితంగా చేశారు. అన్ని ఆదాయ వర్గాలకు, పన్నులు తగ్గించబడ్డాయి. ఇది మన మధ్యతరగతికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఇటీవల శ్రామిక శక్తిలో చేరిన వారికి ఇది ఒక అవకాశంగా ఉంటుంది. అని అన్నారు. దేశ పురోగతికి దోహదపడే బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ని ఆమె టీంని ప్రధాని మోడీ అభినందించారు. ఈ బడ్జెట్ పర్యటక, ఆతిథ్య రంగం, నౌకా నిర్మాణం, సముద్ర పరిశ్రమలకు దేశవ్యాప్తంగా రైతులకు సాయపడుతుందని అన్నారు. అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వబడిందని, రాబోయే కొన్నేళ్లలో అనేక పెద్ద సంస్కరణ గురించి చర్చించాలనుకుంటున్నానని, నౌకానిర్మాణానికి పరిశ్రమ హోదా ఇవ్వడాన్ని గురించి నొక్కి చెప్పారు.

గిగ్ వర్కర్లకు సామాజిక భద్రతా చర్యల అవార్డును ప్రధానమంత్రి ప్రస్తావించారు, ఇది శ్రమ గౌరవానికి తన ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ను రూ. 5 లక్షలకు పెంచడం రైతులతో సహా వ్యవసాయ రంగానికి మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొత్త విప్లవానికి ఆధారం అవుతుందని ఆయన చెప్పారు

పార్లమెంట్లో బడ్జెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలాసీతారామన్ కూర్చున్న ప్రదేశానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అందరూ మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. బడ్జెట్ చాలా బాగుంది అని మోదీ ఆమెతో పేర్కొన్నట్లు తెలుస్తుంది.

మోదీ హృదయంలో మధ్యతరగతి.. మరోవైపు.. బడ్జెట్ ప్రసంగంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ హృఎదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ చోటు ఉంటుంది. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది అని ఆయన ట్వీట్ చేశారు.

# బీహార్‌పై నిర్మలమ్మ వరాల జల్లు



న్యూఢిల్లీ : ఈ సంవత్సరం అక్టోబర్ - నవంబర్ నెలల్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీహార్కు కేంద్ర బడ్జెట్లో భారీ కేటాయింపులు ఇచ్చింది కేంద్రంలోకి బీజేపీ సర్కారు. గత బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు పెద్దపీట వేసిన కేంద్రం, ఈ బడ్జెట్లో ఎన్నికలు జరగబోయే బీహార్కు అగ్రభాగాన్ని కేటాయించింది.

**నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ :** దేశ తూర్పు ప్రాంతంలోని ఆహార ప్రాసెసింగ్ కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించేలా బీహార్లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

**పశ్చిమ కోసి కెనాల్ :** బీహార్లోని మిథిలాంచల్ ప్రాంతంలో 50,000 హెక్టార్లకు ప్రయోజనం చేకూర్చేలా పశ్చిమ కోసి కాల్వకు ఆర్థిక సాయం ప్రకటించింది కేంద్రం.

**మఖానా బోర్డు :** మఖానా ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడించడం సహా మార్కెటింగ్ను మెరుగుపరచడానికి బీహార్లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు సీతారామన్. ఈ బోర్డు ద్వారా రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు స్థానికులకు అందేలా కూడా బోర్డు కృఎషి చేస్తుందన్నారు. వీటితో పాటు ఐఐటీ పాట్నను విస్తరణ, పాట్నా విమానాశ్రయ విస్తరణ, మరో బ్రౌన్ఫీల్డ్ విమానాశ్రయం, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

బీహార్ అభివృఎద్ధికి తగిన నిధులు కేటాయించాలం టూ బీహార్ సర్కారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు 32 పేజీల మెమోరాండం సమర్పించింది. అందులో చాలా డిమాండ్లు ఉన్నాయి. బీహార్ ఉత్తర ప్రాంతాల్లో వరదల సమస్యను పరిష్కరించడానికి ఎత్తన ఆనకట్టలను నిర్మించడానికి నేపాల్తో కలిసి చర్యలు చేపట్టాలని కోరింది. గండక్, కోసి, కమ్లా వంటి కీలకమైన అంతర్జాతీయ, అంతర్-రాష్ట్ర నదులను వరద నిర్వహణ కార్యక్రమం కింద చేర్చాలని విజ్ఞప్తి చేసింది.

బీహార్లోని 26 జిల్లాలకు వర్షాకాలంలో సమర్థవంతమైన నీటిపారుదల కోసం అదనపు వంతెనలు, కల్వర్టుల నిర్మాణాల కోసం రూ.13 వేల కోట్లు కేటాయించాలని కోరింది. అలాగే అదనపు రుణ పరిమితిని అనుమతించాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. 100 మెగావాట్ల సోలార్ పార్కు ఏర్పాటు, హై-స్పీడ్ కారిడార్ల నిర్మాణం, కొత్త గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు, 10 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు సహా మరిన్ని డిమాండ్లను కేంద్రానికి సమర్పించింది బీహార్. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మెజారిటీ బిజెపికి లేకపోవడంతో నితీశ్ కుమార్, చంద్రబాబు తమ మద్దతును ఇవ్వడంతోనే బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిందని గుర్తు చేసుకోవాలి.

# ఏటికొప్పాక బొమ్మలకు మహర్దశ

## కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన ఆర్థిక మంత్రి



న్యూఢిల్లీ: ఏటికొప్పాల బొమ్మలకు మహర్దశ రానుంది. కేంద్ర ప్రవేశపెట్టనున్న తోలు పథకం ద్వారా 22 లక్షల మందికి ఉపాధి లభించనుంది. పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి సీతారామన్.. ఏటికొప్పాక బొమ్మల విశిష్టతను చాటారు. భారతదేశాన్ని టాయ్ హబ్గా మారుస్తామని హామీ ఇచ్చారు. బొమ్మల కోసం జాతీయ ప్రణాళిక రూపకల్పన చేశామన్నారు. 'మేక్ ఇన్ ఇండియా'ను మరింత ప్రోత్సహించేందుకు చిన్న, మధ్యతరహా, పెద్ద పరిశ్రమలను కలుపుకొని ప్రభుత్వం జాతీయ తయారీ మిషన్ను ఏర్పాటు చేస్తుందని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఇందులో భాగంగా, భారతదేశాన్ని టాయ్స్ హబ్ గా మార్చేందుకు ప్రభుత్వ పథకాన్ని ప్రారంభించనున్నారు. వచ్చే 5 సంవత్సరాలకు టర్మ్ లోన్ల కోసం 5 లక్షల మంది మహిళలతో పాటు, మొదటిసారి వ్యాపారం చేయాలనుకునే వారికోసం కొత్త పథకం ప్రారంభిస్తామనన్నారు. స్టార్టప్ల కోసం క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని రూ.20 కోట్లకు పెంచినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేకత తీసుకొచ్చే కళాకృతుల్లో ఏటికొప్పాక బొమ్మలకు ప్రత్యేక స్థానం ఉంది. తాజా ప్రకటనతో ఇప్పుడు ఆ విలువ మరింత పెరగనుంది.దీంతో పాటు పాదరక్షలు, తోలు రంగాల కోసం ప్రభుత్వం ఫోకస్ ప్రొడక్ట్ స్కీమ్ను ప్రారంభిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. భారతదేశంలోని పాదరక్షలు, తోలు రంగం ఉత్పాదకత, నాణ్యత, పోటీతత్వాన్ని పెంచడానికి ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఈ పథకం డిజైన్ సామర్థ్యం, భాగాల తయారీకి మద్దతు ఇస్తుంది. తోలు పాదరక్షలు, ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంతో పాటు, తోలు నాణ్యత లేని పాదరక్షల ఉత్పత్తికి సైతం ఈ స్కీమ్ మద్దతు ఇస్తుంది అని ఆమె చెప్పారు. ఈ పథకం 22 లక్షల మందికి ఉపాధిని సులభతరం చేస్తుందని, రూ. 1.1 లక్షల కోట్లకు పైగా ఎగుమతులను అందిస్తుందన్నారు. ఈ క్రమంలోనే బొమ్మల రంగానికి చర్యలు, బొమ్మల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం గురించి కూడా మాట్లాడారు. భారతదేశాన్ని బొమ్మలకు ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ఒక పథకాన్ని అమలు చేస్తాం అని ఆమె పేర్కొన్నారు.ఇటీవలే రిపబ్లిక్ పరేడ్ లో యావత్ దేశాన్ని ఆకర్షించిన ఏటికొప్పాక శకటం మూడో స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో పేరు గడించింది. సుమారు 400 ఏళ్ల చరిత్ర గల ఈ బొమ్మలను సహజ సిద్ధమైన పూలు, బెరడు నుంచి వచ్చిన రంగులతో తీర్చిదిద్దుతారు. రాంచీ నుంచి దిగుమతి చేసుకున్న లక్కతో వీటిని తయారు చేస్తారు. ఇక ఈ బొమ్మలపైనే ఆధారపడి విశాఖపట్నం జిల్లా యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంతో పాటు కోటవురట్ల ప్రాంతాల్లోని వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయి. వారికి ఈ బొమ్మల తయారీనే జీవనాధారం. రాష్ట్ర ప్రభుత్వం ఈ కళలో మహిళలకు సైతం శిక్షణ ఇచ్చి, ఉపాధి పొందేలా ప్రోత్సహిస్తోంది. ఇప్పుడు కేంద్రమూ అందుకు చేతులు కలిపింది. తమ వంతుగా ప్రజలు ఉపాధి అందేందుకు భారత్ ను టాయ్ హబ్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటోంది. అడవులలో దొరికే అంకుడు చెట్ల కొమ్మలను తెచ్చి ఎండబెట్టి ఈ బొమ్మలను తయారు చేస్తారు. పర్యావరణహితమైన, సహజసిద్ధమైన వనరులతో చేసే ఈ లక్క బొమ్మలు అన్ని వయసుల వారిని మంత్రముగ్ధుల్ని చేసేలా ఉంటాయి.

# మెడికల్ కాలేజీలో సీట్ల పెంపు

న్యూఢిల్లీ : పార్లమెంట్లో మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్జెట్ 2025 ప్రవేశపెట్టి ఈ బడ్జెట్లో పలు రంగాలకు వరాలు కురిపించారు. రైతులతో పాటు వివిధ రంగాల అంశాలపై ప్రకటనలు చేస్తున్నారు. అలాగే మెడికల్ కాలేజీలో సీట్ల పెంపుపై ప్రకటన చేశారు. వైద్య విద్యార్థుల కోసం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి మెడికల్ కాలేజీలో 10 వేల సీట్లు పెంచుతామని వెల్లడించారు. అలాగే ఐటీ సామర్థ్యం పెరిగిందని, 5 ఐఐటిలలో అదనపు మౌలిక సదుపాయాలు సృఎష్టించనున్నట్లు చెప్పారు. పాట్నా విస్తరించనున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో 75,000 కొత్త యూజీ మెడికల్ సీట్లను ప్రభుత్వం చేర్చనుంది మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. డాక్టర్లు కావాలని కలలు కనే వారికి ఇది శుభవార్త. ఇప్పుడు దేశంలో ఎంబీబీఎస్ సీట్లను పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇది లో ప్రవేశం పొందడం సులభతరం చేస్తుంది. మెడిసిన్ చదివే వారికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్లో అనేక బహుమతులు ఇచ్చారు.

దేశంలోని వైద్య కళాశాలల్లో ఇప్పుడు మొత్తం 1,12,112 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయి. వీటి కోసం ప్రతి సంవత్సరం అడ్మిషన్ కోసం పోరాటం జరుగుతుంది. ఈ సీట్లకు నీట్ పరీక్ష ద్వారా ప్రవేశం కల్పిస్తారు. 2014 సంవత్సరం వరకు మొత్తం ఎంబిబిఎస్ సీట్లు 51348 ఉండగా, 2014 వరకు దేశంలో మొత్తం 387 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. జూలై 2024 వరకు ఉన్న డేటా ప్రకారం.. ఇప్పుడు దేశంలోని వైద్య కళాశాలల సంఖ్య 731. అదేవిధంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లను కూడా పెంచారు. 2014 వరకు మొత్తం పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్య 31185 కాగా, జూలై 2024 నాటికి ఈ సీట్ల సంఖ్య 72627కి పెరిగింది.





## కేంద్ర బడ్జెట్ వేళ మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం

**● కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రతిపాదనలు ● రాష్ట్ర బడ్జెట్ పై చర్చ**
**● పోలీస్ కమాన్ కంట్రోల్ రూమ్ లో సమావేశం**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర బడ్జెట్ 2025 వేళ రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ భేటీ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో జరుగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది.

# ఇది సంక్షేమ బడ్జెట్

**● మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ రూపకల్పన**
**● రైతులారా.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ● బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనం**
**● బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా ధన ధాన్య క్రుషి యోజన పథకంను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న



రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడించారు.

**తెలంగాణ భాగస్వామ్యం కావాలి...**

ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.

# బుల్లెట్ గాయాలకు బ్యాండ్-ఎయిడ్ చికిత్స

**● బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**



దిల్లీ: ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్‌పై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇది బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని వ్యాఖ్యానించారు. "అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేంద్రప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది" అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా విమర్శలు గుప్పించారు. మరోవైపు యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ బడ్జెట్ ప్రజలను మోసం చేసేలా ఉందని వ్యాఖ్యానించారు. భాజపా తీరు 'అనేక పాపాలు చేసిన తర్వాత.. భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. "గత పదేళ్లల్లో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసింది. ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చింది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతున్నారు. దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే.. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయపడుతోంది" అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

**● తెలుగు కోడలు నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదు**
**● రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చింది**
**● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలుగు మహిళ అయిన నిర్మలా సీతారామన్ కేంద్రంలో వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ఆమెకు టీపీసీసీ తరవున శుభాకాంక్షలు తెలిపారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు కోడలైనా కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని, కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ కు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చిందన ఆయన మండి పడ్డారు. బీహార్ ఎన్నికల బడ్జెట్ లాగా ఉంది. ఎన్నికల కోసమే బీహార్ కు నజరణాలు ఇచ్చారని, బీజేపీ తెలంగాణ పై వివక్ష చూపిస్తుంది రాజకీయంగా తెలంగాణ ను దెబ్బతీయలని చూస్తుం దన్నారు మహేష్ కుమార్ గౌడ్. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా ప్రత్యేక కేటాయింపు జరపలేదని, త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్ ను ఉపయోగించుకుంటుందన్నారు. దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బడ్జెట్ లో అందరికి సమానంగా ఇవ్వాలని, నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా అని ఆయన అన్నారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసారన్నారు. అంతేకాకుండా..రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హోదా, ఐ.టి.ఐ.ఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయి.. రాష్ట్రం నుంచి 40 వేల కోట్ల జిఎస్టీ రూపాయలు కేంద్రానికి వెళ్తున్నాయి.. మరి ఆ మేరకు అయిన తెలంగాణ కు కేంద్రం నుంచి నిధులు రావాలి కదా.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం అన్యాయం. ఇప్పటికైనా కేంద్రం తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలి.. అని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా?

**● తెలంగాణాకు బడ్జెట్‌లో చోటు లేదా? ● రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నట్లు ?**
**● తన రాజకీయ అవసరాలే తప్ప, దేశ ప్రయోజనాలు పట్టవా? ● కేంద్ర బడ్జెట్‌పై హరీష్ విమర్శలు**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కేంద్ర బడ్జెట్పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు.. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అంటూ విమర్శలు గుప్పించారు. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

తీరిగ్గా తేరుకొని, బడ్జెట్కు పది రోజుల ముందు 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని వ్యాఖ్యలు చేశారు. ఏడాది కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారని.. ఏం సాధించారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని అన్నారు. సంకీర్ణ యుగంలో, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు స్థానిక పార్టీల మద్ధతు కీలకం అయ్యే రోజొకటి వస్తుందని కేసీఆర్ ఎప్పుడూ చెప్పేవారని తెలిపారు. కేంద్రానికి మద్ధతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందిందని తెలిపారు. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారన్నారు. బిహార్లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్లో వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటీ పాట్నా విస్తరణ, బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కానీ, నమ్మి 16 సీట్లలో కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే, ఇద్దరూ కలిసి తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చారంటూ విరుచుకుపడ్డారు. 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు చేయడం సంతోషమని.. ఇందులో తమకు ఎలాంటి బాధ లేదన్నారు.

కానీ తెలంగాణ పరిస్థితి ఏమిటో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించాల్సిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనం దాల్చారని... కేంద్రం మెప్పు కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణకు ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజల కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి రుజువైందన్నారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వైఫల్యం చెందుతున్నాయన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్రావు పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై నేతల రియాక్షన్

**● వార్షిక బడ్జెట్ 2025పై రాష్ట్ర నేతల స్పందన**
**● బడ్జెట్‌పై తమ తమ అభిప్రాయాలను తెలియజేసిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు, బీఆర్ఎస్ నేతలు**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్‌పై రాష్ట్రానికి చెందిన పలు పార్టీల నేతలు స్పందించారు. ఒక్కో నేత ఒక్కో విధంగా బడ్జెట్‌కు సంబంధించి మాట్లాడారు. బీజేపీ నేతలు బడ్జెట్ అద్భుతమని కొనియాడగా, బీఆర్ఎస్ నేతలు తెలంగాణకు మరోసారి అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ నేతలు అయితే బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ బడ్జెట్ బీహార్, ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టినట్టు ఉందంటూ వ్యాఖ్యలు చేశారు.

**వారిని దృష్టిలో పెట్టుకునే బడ్జెట్: మల్లు రవి...**

ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ తయారు చేసినట్టు ఉందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. ఐదు సార్లు బడ్జెట్‌లో బీహార్ అంశాలను ప్రస్తావించారన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ అంశం కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడ లేదని తెలిపారు. విభజన హామీలు, ట్రైబల్ యూనివర్సిటీ గురించి చెప్పలేదని.. ఈ ప్రభుత్వం వ్యాపారస్తుల ప్రభుత్వం అంటూ వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో అతిపెద్ద సమస్య నిరుద్యోగం అని.. నిరుద్యోగం అంశాన్ని ఎక్కడ కూడా చెప్పలేదన్నారు. నిత్యావసర వస్తువుల గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన మోదీ ఎక్కడా ఇప్పుడు ఆ అంశాన్ని చెప్పలేదని విమర్శించారు. రైతులు, పేద వారి గురించి ఎక్కడా మాట్లాడలేదని ఎంపీ మల్లు రవి అన్నారు.

**రైతులు ఉన్న ఏడు కోట్లేనా : ఎంపీ రామసహాయం రఘురాం...**

ఈ బడ్జెట్ ఢిల్లీ, బీహార్ ఎన్నికల రాష్ట్రం కొరకు పెట్టినట్టుందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బీహార్ రాష్టానికి మకాన బోర్డు ఏర్పాటు చేస్తామని బడ్జెట్‌లో చెప్పారని.. తెలంగాణకు ఎప్పటి నుంచో రెండో ఎయిర్ పోర్ట్ అడిగామని గుర్తుచేశారు. రాష్టానికి బడ్జెట్‌లో ఇచ్చింది అంటూ ఏమి లేదన్నారు. దేశంలో 7 కోట్ల మంది మాత్రమే రైతులు ఉన్నారా అందరికీ ఎందుకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇవ్వరని ప్రశ్నించారు. తెలంగాణలో భద్రాచలంకు నిధులు ఎందుకు ఇవ్వరని ఎంపీ ప్రశ్నించారు.

**దక్షిణాది రాష్ట్రాలపై చిన్న చూపు: ఎంపీ కిరణ్ కుమార్...**

ఈ బడ్జెట్ బీహార్, ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టినట్టు ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉడాన్ స్కీమ్ కింద ఎయిర్ పోర్టులు పెంచుతామని అంటున్నారని.. విమానం టిక్కెట్లపై నియంత్రణ ఉండాలని.. అది లేకుండా ఎయిర్ పోర్టులు పెంచుతామని అంటున్నారన్నారు. ఢిల్లీ గద్దెను దక్కించుకునే ఉద్దేశం చాలా స్పష్టంగా కనిపించిందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలను బీజేపీ చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. తెలంగాణ చాలా కీలకమైన రాష్ట్రం తెలంగాణ నుంచి కేంద్రానికి నిధులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో కేంద్రంలో అందరి మంత్రులను కలిసి తెలంగాణకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అనే ఆలోచన నుంచి బయటకు రావాలని.. ఆయన ఈ దేశానికి ప్రధానమంత్రి అని తెలిపారు. గుజరాత్ వ్యాపారస్తులకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు.

**అట్టర్ ఫ్లాప్ బడ్జెట్: ఎంపీ వంశీ...** కేంద్ర బడ్జెట్ అట్టర్ ఫ్లాప్ బడ్జెట్ అని




కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీ అన్నారు. రాజకీయం కొరకు బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని.. బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తాము ఎన్నో డిమాండ్లు, ప్రతిపాదనలు పెట్టామన్నారు. చాలా బాధాకరంగా ఉందన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి లేకుండా కష్టపడుతున్నారన్నారు. అంబానీ, అదానికి కొత్త కొత్త బిజినెస్‌లు దక్కే విధంగా కనిపిస్తున్నాయన్నారు. సింగరేణికి సోలార్ ప్రాజెక్టు, క్లీన్ టెక్ ఎన్నో ప్రతిపాదనలు తాము ఆర్థిక మంత్రికి గతంలో ఇచ్చామని తెలిపారు. దళితులకు పన్నుల్లో ప్రత్యేక రాయితీ ఇవ్వాలని ఎంపీ గడ్డం వంశీ డిమాండ్ చేశారు.

**ఇది డ్రీమ్ బడ్జెట్: కిషన్ రెడ్డి...**

పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూనే.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే డ్రీమ్ బడ్జెట్ ఇది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన బడ్జెట్ అని అన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈ, చిన్న పరిశ్రమలకు బడ్జెట్ ఆపన్న హస్తాన్ని అందించిందన్నారు. రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ.. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవించిన బడ్జెట్ ఇది అని అన్నారు.

# ప్రతిపక్ష నేతగా కేసీఆర్ విఫలం

**● ఫామ్ హౌస్‌లో కుంభకర్ణుడిలా నిద్రపోయిన కేసీఆర్**
**● పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన తడాఖా తెలిసింది ● మంత్రి కోమటిరెడ్డి**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా విఫలమయ్యారన్నారు. ఫామ్ హౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోయాడని, నా ఛాలెంజ్ కు స్పందించి కేసీఆర్ బయటికి రావడం నాకు సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ తడాఖా తెలిసిందని ఆయన విమర్శించారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర లేదని, నాలాంటి వాళ్లు పదవి త్యాగం చేయడం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణ కల సహకారం అయిందని, దొంగ దీక్షలు చేయడం కేసీఆర్ కు అలవాటు అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. నేను కొడితే మీ పార్టీ కూడా లేవదని, దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలన్నారు మంత్రి కోమటిరెడ్డి. ప్రభాకర్ రావు, శ్రావణ్ లు ఇండియాకు రావద్దని కేసీఆర్ చెప్పాడని, పదేళ్ల బిఆర్ఎస్ ఐ యాంలో జరిగిన అభివృద్ధి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. బీఆర్ఎస్ చేసిన అప్పులకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అప్పులు కడుతుందన్నారు. కేసీఆర్ భయపెడితే భయపడే వాళ్ళు ఎవరూ లేరని ఆయన మండిపడ్డారు.. మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే అని, లోకల్ బాడీ ఎన్నికల్లో చూసుకుందాం ఒక్క జిల్లా పరిషత్ స్థానం గెలుస్తారా అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నేడే బీసీల యుద్ధ భేరి

**● అన్ని దారులు వరంగల్ వైపే ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు**
**● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ● ఇతర రాష్ట్రాల నుండి సైతం బీసీ నేతలు హాజరు ● తాపీ మేస్త్రి నుండి బిల్డర్ వరకు ● ఆరెకటిక నుండి స్టార్ హోటల్ నిర్వాహకుని వరకు ● అటెండర్ నుండి ఆఫీసర్ వరకు ● పసికూన నుండి పండు ముసలి వరకు**
**● రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ కులాల నేతలు ఏకమై ముందుకు ● చిన్నా పెద్దా తేడా లేదు, కాలినడకన, సైకిల్ యాత్ర, బైక్ ర్యాలీలతో వరంగల్ సభకు ● కార్లల్లో, బస్సుల్లో సద్ది మూట గట్టుకొని బీసీ యుద్ధభేరి సభకు భారీగా తరలనున్న బీసీలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో వరంగల్ వేదికగా నిర్వహించ తలపెట్టిన బీసీల యుద్ధభేరి బహిరంగ సభ నేడు జరగనుంది. వరంగల్ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా కులాలు మతాలకతీతంగా లక్షలాదిమందిగా తరలివచ్చేందుకు బీసీలు సిద్ధమయ్యారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల యుద్ధభేరి సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గత 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన పాదయాత్రలు సభలు సమావేశాలు నిర్వహించారు. బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్ ల ఆధ్వర్యంలో గత 12 రోజులుగా సైకిల్ యాత్ర నిర్వహించి బీసీలను చైతన్య పరిచారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సైతం పెద్ద ఎత్తున వరంగల్ బీసీ యుద్ధభేరి సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీంతో పెద్ద ఎత్తున బీసీలు వరంగల్ బీసీల యుద్ధభేరి సభకు తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. పసిపాప నుండి పండు ముదుసలి వరకు, అటెండర్ నుండి ఆఫీసర్ వరకు, మేస్త్రి నుండి బిల్డర్ వరకు, ఆరెకటికే నుండి నాయి బ్రాహ్మణ వరకు, చిన్నా పెద్ద తేడా లేకుండా పాదయాత్ర, సైకిల్ యాత్రతో, బైక్ ర్యాలీలతో, బస్సుల్లో కార్లలో సర్ది కట్టుకొని వరంగల్ కు బయలుదేరేందుకు సమయతమయ్యారు. రాష్ట్రం నుండి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లు హాజరవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి సైతం బీసీ నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం, ఉప్పరగూడెం గ్రామంలో సగర సంగం జిల్లా అధ్యక్షులు దుంపల సమ్మయ్య ఉపాధ్యక్షులు బైన బిక్షపతి బీసీ రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. మన బీసీ లో మొత్తం 130 కులాలు ఉన్నాయ్, బీసీ లు మొత్తం 2కోట్ల 35 లక్షల మంది, అధికారంలోకి రావాలంటే 60 లక్షల ఓట్లు కావాలి, ఇప్పటికైనా మేలుకో బీసీ వోడా మన రాజ్యాధికారం, హక్కుల కోసం పోరాడుదాం, మన పిల్లల భవిషత్ కోసం పోరాడుదాం, ఈడబ్ల్యూఎస్ ద్వారా మన బీసీ బిడ్డలు చాలా నష్టపోతున్నారు,(మనము ఎంతో మనకు అంత నినాదం రావాలి) 2028 నాటికి మన బీసీ వాడే ముఖ్యమంత్రి సిట్ లో కూర్చోవాలి,రేపు జరగబోయే బీసీ రాజకీయ యుద్ధబేరికి 33 జిల్లాల ఉన్న బీసీ బంధువులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరగబోతున్న బీసీ రాజకీయ యుద్దబేరి సభకు మేము సైతం అంటూ కదిలిన వర్ధన్నపేట పట్టణ బీసీ యువత దశాబ్దాల కాలం నుండి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై వారు ఈ సందర్భంగా చర్చించారు.మన బ్రతుకులు మారాలంటే మనకు రాజ్యాధికారం రావాల్సిందే అని,దాని కోసం పోరాటం మొదలైంది,ఆ పోరాటంలో మేము సైతం అంటూ రేపటి బీసీ రాజకీయ యుద్ధ బేరి సభకు వర్ధన్నపేట బీసీ యువత అత్యధికంగా తరలి రావాలని మన దమ్మేందో చూపించాలి యువతకు పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో పూజారి రాజు,ఆరేల్లి నాగార్జున,వడ్లకొండ మనిదీప్,దాసరి రాజు, వాశీకర్ల శేఖర్,రాయిని నరేందర్,ఆవుల ప్రవీణ్,రామగిరి క్రాంతి,రామగిరి విష్ణు,పెద్దబోయిన రాజేష్, జగన్,శరత్,శేఖర్,రంజిత్,సాయి,శరత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు..మనకు ఎవడు పైసలు ఇవ్వాల్సిన అవసరం లేదు, బిసి రాజకీయ యుద్ధ బేరి సభ అంటే మన బ్రతుకులు మార్చే సభ,మనకు రాజ్యాధికారం తెచ్చి పెట్టే సభ,రాజ్యం సాధించుకుంటునే మన జీవితాలు మార్పు చెందుతాయి. బీసీ రాజ్యాధికారం కోసం పార్టీలకు అతీతంగా కుటుంబ సమేతంగా ప్రతి గడపగడప కదలి రావాలని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా అధ్యక్షుడు మంద దిలీప్ అన్నారు.. జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిసి రాజకీయ యుద్ధభేరి కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టేలా బీసీ కుటుంబాల మహా సమ్మేళనం ఉంటుందని అన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్య పెత్తనం అంతం చేసేందుకు బీసీల రాజ్యాధికారం సాధించేందుకు, బహుజనులే రాజ్యం ఏలేందుకు రాజకీయ యుద్ధభేరికి బీసీలు కదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. రేపు వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి ని విజయవంతంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షుడుజిట్టబోయిన నరేష్ ,టీంసీనియర్ నాయకులు సతీష్,బత్తి లింగం, ఎండి సిరాజ్ , యాకాన్న, యథేందర్ ,శంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కోహ్లీ కి రాయుడి మద్దతు



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 ఏళ్ల తర్వాత రంజీల్లో పునరాగమనం చేశాడు. పేలవ ఫామ్తో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న వేళ.. ఇందులో భారీగా పరుగులు చేస్తాడని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. రైల్వేస్తో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ తరఫున ఆడిన విరాట్ చేసిన పరుగులు ఆరు మాత్రమే. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెనుకేసుకొచ్చాడు. అతడికి రంజీలు అవసరం లేదని పేర్కొన్నాడు "ప్రస్తుతం రంజీల్లో ఆడాల్సిన అవసరం విరాట్కు లేదు. 81 సెంచరీలు చేసిన సమయంలో అతడి టెక్నిక్ బాగానే ఉంది. అది కొనసాగించడం మంచిది. ఎవ్వరూ అతడిపై ఒత్తిడి తీసుకురావొద్దు. అతడికి సమయం కావాలి. అతడి లోపల ఉన్న జ్వాల దానంతట అదే రగులుతుంది. అతడిపై మనం నమ్మకం ఉంచాలి. గౌరవించాలి. ముఖ్యంగా అతడిని ఒంటరిగా వదిలేయాలి" అంటూ రాయుడు తన ఎక్స్ ఖాతాలో కోహ్లీకి మద్దతుగా నిలిచాడు. ఇక రంజీ మ్యాచ్లో విరాట్ విఫలమైనప్పటికీ.. రైల్వేస్పై ఢిల్లీ ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. అతడికి రెండో సారి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే.. విరాట్ను చూసేందుకు ఢిల్లీలోని అరుణ్జైట్లీ స్టేడియానికి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడం విశేషం. ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కోహ్లీ తీవ్రంగా ఇబ్బంది పడ్డ విషయం తెలిసిందే. ఔట్సైడ్ ఆఫ్ స్టంప్ బంతులను వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకుని విమర్శల పాలయ్యాడు.

# చరిత్ర సృష్టించిన లేడీ జడేజా

- అండర్-19 టీ20 ప్రపంచకప్లో వైష్ణవి శర్మ అద్భుత ప్రదర్శన
- తొలి మ్యాచ్లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ రికార్డు
- ఇప్పటివరకు 15 వికెట్లు తీసి భారత విజయాల్లో కీలక పాత్ర
- . ఫైనల్లో దక్షిణాఫ్రికాతో తలపడనున్న మ్యాచ్లో కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలవనున్న వైష్ణవి



2025 మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్లో భారత జట్టు ఫైనల్కు చేరినప్పటి నుండి, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లను కుదిపేసిన ఆమె, భవిష్యత్తులో భారత మహిళా క్రికెట్కు కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచే అవకాశముంది.

**అరంగేట్రంలోనే చరిత్ర సృష్టించిన వైష్ణవి:** వైష్ణవి శర్మ తన అండర్-19 టీ20 ప్రపంచకప్లో అరంగేట్రం చేసిన రోజే చరిత్ర సృష్టించింది. మలేషియాపై తన తొలి మ్యాచ్లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ స్పిన్నర్గా నిలిచింది. ఆమె బౌలింగ్కు ప్రత్యర్థి జట్టు నిలవలేకపోయింది. భారత కెప్టెన్ నికి ప్రసాద్ తన ఆటను ప్రశంసిస్తూ, "ఆమె దేశం కోసం తొలి మ్యాచ్లోనే అద్భుతంగా రాణించింది," అని తెలిపారు.

వైష్ణవి ప్రతిభ కొత్తేమీ కాదు. 2022లో జరిగిన మహిళల అండర్-19 టీ20 ట్రోఫీ ఫైనల్లో ఆమె తన బౌలింగ్తో ప్రత్యర్థి జట్టు కర్ణాటకను ఓడించేందుకు కీలక పాత్ర పోషించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్లో ఆమె 2 వికెట్లు తీసి, 50% డాట్ బాల్స్ వేయడం ద్వారా తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

2022 అండర్-19 టోర్నమెంట్లో ఆమె 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనకు గాను, %దీజజ×% ఆమెను 'జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ %-% ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్)' అవార్డుతో సత్కరించింది.

2023లో, అండర్-19 టీ20 ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో వైష్ణవి తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 4 ఓవర్లలో మెయిడిన్ బౌలింగ్ చేస్తూ కర్ణాటక కెప్టెన్ నికి ప్రసాద్ వికెట్ను కూల్చింది. మిజోరామ్తో జరిగిన మ్యాచ్లోనూ, 22 డాట్ బాల్స్ వేయడంతో పాటు, కేవలం 2 పరుగులకే 2 వికెట్లు తీసింది.

2025 అండర్-19 టీ20 ప్రపంచకప్లోనూ వైష్ణవి అదే విధంగా కొనసాగింది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్లో ఆమె 15 వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్గా నిలిచింది.

మలేషియాపై 5 వికెట్లు తీసిన తర్వాత, సూపర్ సిక్స్లో బంగ్లాదేశ్తో మ్యాచ్లో 3-15తో రాణించింది, ఇంగ్లండ్తో సెమీ ఫైనల్లో తన అద్భుత బౌలింగ్తో 3 వికెట్లు తీయడంతో, భారత్ తేలికగా విజయం సాధించింది. సెమీఫైనల్లో ఆమె షార్లెట్ స్టబ్స్, ప్రిషా థానవాలా, షార్లెట్ లాంబెర్ట్లను వరుసగా ఔట్ చేస్తూ ఇంగ్లండ్ను కష్టాల్లో పడేసింది. ఒక్క ఆరు బంతుల వ్యవధిలోనే ఇంగ్లండ్ జట్టు 89/5 నుంచి 92/8కి పడిపోయింది.

గ్వాలియర్కు చెందిన వైష్ణవి చిన్నతనం నుండి క్రికెట్పై ఆసక్తి చూపించింది. ఐదు సంవత్సరాల వయసులోనే తాన్సెన్ క్రికెట్ అకాడమీలో శిక్షణ ప్రారంభించింది. తన స్పిన్ బౌలింగ్లో వేగాన్ని, నియంత్రణను రవీంద్ర జడేజాను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంది.

ఇప్పుడు, భారత జట్టు 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. టైటిల్ను కైవసం చేసుకునే క్రమంలో వైష్ణవి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. వైష్ణవి శర్మ తన అసాధారణ ప్రతిభతో భారత మహిళల క్రికెట్లో కొత్త శకం ఆరంభించనుంది. ప్రపంచకప్లో తన అద్భుత ప్రదర్శనతో పాటు, గతంలోనూ దేశవాళీ క్రికెట్లో రాణించిన విధానం చూస్తే, భవిష్యత్తులో ఆమె భారత ప్రధాన స్పిన్నర్గా మారే అవకాశముంది. ఈ యువ స్పిన్నర్ భారత క్రికెట్ను కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని అనడంలో సందేహమే లేదు.

# మరోసారి బ్యాట్ పట్టనున్న యువరాజ్ సింగ్

క్రికెట్ చరిత్రలో గొప్ప లెఫ్ట్-హ్యాండ్ బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందిన యువరాజ్ సింగ్ త్వరలో ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ తొలి సీజన్లో ఇండియా మాస్టర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 22 నుంచి మార్చి 16, 2025 వరకు జరగనుంది. యువరాజ్ సింగ్ పేరు వినగానే క్రికెట్ అభిమానులకు ఎన్నో గొప్ప జ్ఞాపకాలు గుర్తొస్తాయి. ముఖ్యంగా, 2007 %×జజ ు%20 వరల్డ్ కప్ లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్లో ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లు బాదిన అదిరిపోయే ఇన్నింగ్స్, అలాగే 2011 వన్డే వరల్డ్ కప్లో భారత విజయానికి కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న క్షణాలు అభిమానులకు చిరస్థాయిగా నిలిచిపోతాయి ఇంటర్నేషనల్ మాస్టర్ లీగ్ కు ప్రాతినిధ్యం వహించడం పై యువరాజ్ సింగ్ స్పందించాడు. "సచిన్ తెండూల్కర్ సహా నా పాత సహచరులతో మళ్లీ మైదానంలో అడుగుపెట్టడం ఒక గొప్ప అనుభూతి. ఈ టోర్నమెంట్ మన క్రికెట్ గోల్డెన్ యుగాన్ని గుర్తుచేస్తుంది. నన్ను ఆదరించిన క్రికెట్ అభిమానులకు మరిన్ని గొప్ప జ్ఞాపకాలు అందించేందుకు నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అన్నాడు. దక్షిణాఫ్రికా మాస్టర్స్ జట్టుకు జె.పి. డుమిని, శ్రీలంక మాస్టర్స్ తరఫున ఉపుల్ తరంగ బరిలోకి దిగనున్నారు



సౌత్ ఆఫ్రికా ఆటగాడు జేపీ డుమిని విషయానికి వస్తే.. క్లాసీ స్ట్రోక్స్, అవసరమైనప్పుడు ఆఫ్ స్పిన్ బౌలింగ్తో జట్టుకు ఉపయోగపడిన ఈ ఆటగాడి ఖాతాలో 9,000కు పైగా అంతర్జాతీయ పరుగులు ఉన్నాయి. దక్షిణాఫ్రికా టీ20 జట్టు కెప్టెన్గా కూడా వ్యవహరించిన అతను ఈ టోర్నీలో పాల్గొనడంపై ఇలా స్పందించాడు. 'దక్షిణాఫ్రికా మాస్టర్స్ తరఫున ఐఎంఎల్ లో పాల్గొనడం నాకు గర్వకారణం. ప్రపంచ క్రికెట్ దిగ్గజాలతో కలిసి ఆడటం గొప్ప అనుభవంగా ఉంటుంది. అభిమానులకు ఉత్కంఠభరితమైన క్రికెట్ ఎంటర్టైన్మెంట్ గ్యారంటీ' అని చెప్పాడు.

శ్రీలంక తరఫున 9,000ం అంతర్జాతీయ పరుగులు చేసిన ఓపెనర్ ఉపుల్ తరంగ, తన అద్భుతమైన బ్యాటింగ్తో కొత్త బంతిని ఎదుర్కొని జట్టుకు మెరుగైన ప్రారంభాన్ని అందించేవాడు. 'ఐఎంఎల్ లో శ్రీలంక మాస్టర్స్ తరఫున ఆడే అవకాశం రావడం ఆనందంగా ఉంది. పాత మిత్రులు, ప్రత్యర్థులతో మళ్లీ మైదానంలో అడుగుపెడతాం. అభిమానులకు గొప్ప ఆటను అందిస్తాం' అని తెలిపాడు.

ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ ఫిబ్రవరి 22, 2025 నుండి ప్రారంభమై, మార్చి 16, 2025 వరకు జరుగుతుంది. మ్యాచ్లు నవి ముంబై, రాజ్కోట్, రాయ్పూర్ మైదానాల్లో నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్ లన్నీ కలర్స్ సినీ ప్లెక్స్ ఛానెల్ తో పాటు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ యాప్ లో స్ట్రీమింగ్ అవుతాయి. ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ లు ప్రారంభవ ువుతాయి.

# అరుదైన జాబితాలో పాండ్యా



భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 1500 పరుగుల పరుగులు, 50 వికెట్లతోపాటు కనీసం ఐదు ఫిఫ్టీలు చేసిన తొలి భారత ప్లేయర్ గా నిలిచాడు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో పాండ్యా ఈ ఘనత సాధించాడు. 79/5తో జట్టు క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు బ్యాటింగ్ కు దిగిన పాండ్యా.. 27 బంతుల్లోనే అర్థ సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 53 బాదిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ఫోర్లు, కళ్లు చెదిరే నాలుగు సిక్సర్లు కూడా ఉన్నాయి. మరో ఆల్ రౌండర్ శివమ్ దూబేతో కలిసి భారత్ భారీ స్కోరు సాధించేందుకు బాటలు వేశాడు. ఈ క్రమంలో టీ20ల్లో అరుదైన ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు.

**గతంలో ముగ్గురు..** ఇప్పటికే ఈ జాబితాలో ముగ్గురు అంతర్జాతీయ ప్లేయర్లు చోటు సాధించారు. తొలుత బంగ్లాదేశ్ కు చెందిన స్టార్ ఆల్ రౌండర్ షకీబల్ హసన్ చోటు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మహ్మద్ నబీ, జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా ఈ జాబితాలో స్థానం సంపాదించారు. తాజాగా హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో ఫిఫ్టీ చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. వైట్ బాల్ క్రికెట్ లో తిరుగులేని ఆల్ రౌండర్ గా ఎదిగిన పాండ్యా.. అటు బ్యాట్, ఇటు బంతితోనూ సత్తా చాటి టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఇక మూడో టీ20లో చివరివరకు నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడని విమర్శల పాలయ్యాడు. స్లోగా ఆడటంతో ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయిందన్న విమర్శలకు తన బ్యాట్ తో తగిన రీతిలో జవాబిచ్చిన పాండ్యా.. కేవలం 27 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు.

**వరుసగా 17వ సిరీస్ కైవసం..** టీ20ల్లో భారత్ తన జోరును ప్రదర్శిస్తోంది. ఈ ఏడాది సొంతగడ్డపై తొలి టీ20 సిరీస్ ను భారత్ సాధించింది. సొంతగడ్డపై భారత్ కిది వరుసగా 17వ టీ20 సిరీస్ కావడం విశేషం. శుక్రవారం పుణేలో జరిగిన నాలుగో టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో విజయం సాధించింది. బౌలర్లందరూ సమష్టిగా రాణించడంతో మళ్లీ గెలుపుబాటలోకి భారత్ ఎక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ దిగిన భారత్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇంగ్లాండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్ లో భారత్ కు అన్ని కలిసి వచ్చాయి. ముఖ్యంగా చేసిన రెండు మార్పులు చాలా కలిసి వచ్చాయి. బ్యాటింగ్ లో పాండ్యాతోపాటు రింకూ సింగ్, శివమ్ దూబే సత్తా చాటారు. అలాగే కంకషన్ కు గురై దూబే మైదానం వీడగా, అతని స్థానంలో వచ్చిన హర్షిత్ రాణా మూడు వికెట్లతో సత్తా చాటాడు. తాజా విజయంతో సిరీస్ ను 3-1తో భారత్ కైవసం చేసుకుంది. సిరీస్ లో ఆఖరుదైన ఐదో టీ20 ముంబైలో ఫిబ్రవరి 2 (ఆదివారం) జరుగుతుంది. ఆ తర్వాత ఈనెల 6 నుంచి ఇరుజట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.

# భారత్ పై పీసీబీ చీఫ్ అక్కసు!



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీకి టీమ్ఇండియాపై అవాకులు, చవాకులు పేలడం ఓ పనైపోయింది. సందర్భం ఏదైనా సరే.. దానికి భారత్తో ముడిపెట్టడం గమనార్హం. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి సిద్ధమవుతాయి? అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ భారత్పై ఆక్రోశం బయటపెట్టాడు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. మైదానాలు ఇంకా సిద్ధం కాలేదని.. ఐసీసీ విధించిన గడువులోగా పనులు పూర్తికావడం కష్టమేనన్న వాదనా ఉంది. వాటన్నింటినీ కొట్టిపడేస్తూ.. ఫిబ్రవరి 7 నాటికల్లా గడాఫీ స్టేడియం సిద్ధమవుతుందని నక్వీ స్పష్టంచేశారు. "బయట నుంచి కామెంట్లు చేసే వ్యక్తులు తమ పరిధులను అతిక్రమిస్తున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా సిద్ధం కాలేదని.. పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందని బోర్డర్కు అవతలి నుంచి కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా భరోసా ఇస్తున్నా. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్ను కూడా ఘనంగా నిర్వహిస్తాం. మేం చేసే ఏర్పాట్ల గురించి ఎన్ని విమర్శలు వచ్చినా వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నాం. వారి భద్రతకు మాది బాధ్యత. టోర్నీ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని వెల్లడించారు

# కంకషన్ సబ్స్టిట్యూట్ వివాదం..





కంకషన్ సబ్స్టిట్యూట్ .. ఈ పదం ఇప్పుడు హాట్ టాపిక్గా నిలిచింది. ఈ స్థానంలో వచ్చిన ప్లేయర్ పెద్దగా ప్రభావం చూపించకపోతే అసలు చర్చే ఉండేది కాదు. కానీ, భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన పోరులో యువ పేసర్ హర్షిత్ రాణా అదరగొట్టేయడం.. టీమ్ఇండియా గెలవడంలో కీలకపాత్ర పోషించడం ప్రత్యర్థి జట్టు మాజీలకు కంటగింపుగా మారింది. సరైన విధానం పాటించలేదని ఆక్షేపించడం మొదలుపెట్టారు. అసలు ఎందుకు ఇలా అయింది? ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయి? గతంలో ఇలా 'కంకషన్'గా వచ్చిన ప్లేయర్లు అద్భుతాలు సృష్టించిన సందర్భాలు ఏమైనా ఉన్నాయా? వాటిపై ఓ లుక్కేద్దాం.

**టీ20 మ్యాచ్లో ఎంట్రీపై వివాదం.. నాకూ అప్పుడే తెలిసింది: హర్షిత్ రాణా**

ఇంగ్లండ్తో నాలుగో టీ20 మ్యాచ్లో భారత్ విజయం కోసం పోరాడింది. ఓ దశలో ఓటమి తప్పదేమోనని అభిమానుల్లో ఆందోళన నెలకొంది. అప్పుడు బంతిని అందుకొన్న యువ పేసర్ హర్షిత్ రాణా తన తొలి ఓవర్లోనే డేంజరస్ ఆటగాడు లియామ్ లివింగ్స్టోన్ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మరో రెండు వికెట్లు పడగొట్టాడు. భారత్ గెలుపు సంబరాలు చేసుకుంది. అంతకుముందే ఇంగ్లిష్ జట్టు సారథి జోస్ బట్లర్ ఇచ్చిన క్యాచ్ను స్లిప్లో హర్షిత్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. అప్పుడే బట్లర్కు డౌట్ వచ్చి హర్షిత్ ఎందుకు వచ్చాడు? అని తమ కోచ్ను అడిగాడు. అతడు శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్స్టిట్యూట్గా వచ్చాడని సమాధానం వచ్చింది. అతడు బౌలింగ్లోనూ సత్తా చాటడంతో ఒక్కసారిగా హర్షిత్ 'కంకషన్' రిప్లేస్మెంట్ తీవ్ర చర్చకు దారితీసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం కంకషన్ సబ్స్టిట్యూట్గా తీసుకొనేందుకు ప్రతి జట్టుకూ అవకాశం ఉంది. దానినే టీమ్ఇండియా ఉపయోగించుకుంది.

**అసలేంటి కంకషన్ సబ్స్టిట్యూట్..?**

గతంలోనూ, ఇప్పుడూ క్రికెట్లో సబ్స్టిట్యూట్ విధానం ఉంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే అతడి ప్లేస్లో ఫీల్డింగ్ చేసేందుకు మాత్రమే ఛాన్స్ ఉండేది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం లాంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ కంకషన్ రూల్ను తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలి. కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్స్టిట్యూట్గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. అప్పటికే సదరు కంకషన్కు గురైన ప్లేయర్ బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేసి ఉన్నా సరే కొత్తగా వచ్చే ఆటగాడు మొదటినుంచి మళ్లీ మొదలుపెట్టే వెసులుబాటు దక్కింది. కానీ, కంకషన్కు గురైన సమయంలో సదరు బౌలర్పై నిషేధం ఉంటే మాత్రం కొత్తగా వచ్చేవారు బౌలింగ్ చేయడానికి అనర్హులు. ఈ రూల్ను పలు జట్లు ఇప్పటికే వినియోగించుకున్న దాఖలాలను మనం చూశాం.

భారత్ కంకషన్ సబ్స్టిట్యూట్ రూల్ను వాడుకోవడం ఇదేమీ కొత్త కాదు. కానీ, హర్షిత్ మాత్రం ఇలా అరంగేట్రం చేయడమే విశేషం. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో రవీంద్ర జడేజా స్థానంలో చాహల్ను కంకషన్ సబ్స్టిట్యూషన్గా భారత్ బరిలోకి దించింది. ఆ మ్యాచ్లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. అప్పుడు కూడా జడేజా స్పిన్ ఆల్రౌండర్ కాగా.. చాహల్ స్పెషలిస్ట్ స్పిన్నర్. జడ్డూకు బదులు చాహల్ వచ్చి మ్యాచ్ను గెలిపించాడు.

ఇక ఆస్ట్రేలియా ఆటగాడు మార్నస్ లబుషేన్ మాత్రం ఇలా కంకషన్ సబ్గా వచ్చి జట్టులో కీలక సభ్యుడిగా మారిపోయాడు. 2019 యాషెస్ సిరీస్లో రెండో టెస్టులో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్లో స్టీవ్ స్మిత్ తలకు బంతి తాకడంతో బ్యాటింగ్ చేయలేకపోయాడు. ఆ పరిస్థితుల్లో వచ్చిన లబుషేన్ 59 పరుగులు చేసి జట్టును ఓటమి నుంచి తప్పించాడు. అప్పటికి లబుషేన్ పూర్తిస్థాయి బ్యాటర్ కాకపోవడం గమనార్హం. ఇప్పుడు మిడిలార్డర్లో అత్యంత కీలకంగా మారిపోయాడు.

ఐసీసీ వన్డే ప్రపంచకప్లో తొలిసారి పాకిస్థాన్ ఈ కంకషన్ సబ్స్టిట్యూట్ రూల్ను వినియోగించుకుంది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్లో పాక్ ఆల్రౌండర్ షాదాబ్ ఖాన్ను రనౌట్ చేసే క్రమంలో తలకు గాయమైంది. అతడికి బదులు ఉసామా మిర్ను కంకషన్గా తీసుకుంది. తన తొలి ఓవర్లోనే దక్షిణాఫ్రికా బ్యాటర్ వాన్డర్ను ఎల్బీ చేశాడు. షాదాబ్, మిర్ ఇద్దరూ లెగ్ బ్రేక్ స్పిన్నర్లే కావడం గమనార్హం.

**భారత్ తరఫున తొలి అరంగేట్రం..**

అంతర్జాతీయ క్రికెట్లోకి ఏడుగురు ఆటగాళ్లు కంకషన్ సబ్స్టిట్యూట్ రూల్తో అరంగేట్రం చేశారు. వీరిలో హర్షిత్ భారత్ తరఫున తొలి ప్లేయర్గా నిలిచాడు. ఇంగ్లండ్తో నాలుగో టీ20లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. శివమ్ దూబె హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ, ఇన్నింగ్స్ 20వ ఓవర్లో ఓవర్టన్ వేసిన బంతి దూబె హెల్మెట్ను తాకింది. దీంతో అతడి స్థానంలో రాణాకు కంకషన్ సబ్స్టిట్యూట్గా అవకాశం దక్కింది. ఐసీసీ రూల్ ప్రకారం కంకషన్ సబ్స్టిట్యూషన్పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయంపై అప్పీల్ చేసే హక్కు ప్రత్యర్థి జట్టుకు ఉండదు.

# చిరుతో మరోసారి



బాబీ కొల్లి.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్లలో ఆయన ఒకరని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. రీసెంట్ గా డాకు మహారాజ్ తో సూపర్ హిట్ అందుకున్నారు. బాలయ్య హీరోగా నటించిన ఆ మూవీ సంక్రాంతికి రిలీజ్ అయిన విషయం తెలిసిందే. అంతకుముందు వాల్తేరు వీరయ్యతో అందరినీ మెప్పించారు.

మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆ సినిమా.. రెండేళ్ల క్రితం రిలీజ్ అయింది. మొత్తానికి ఇప్పటివరకు తన కెరీర్ లో సర్దార్ గబ్బర్ సింగ్ తప్ప మిగతా అన్ని సినిమాలతో మెప్పించారు. దీంతో ఆయన అప్ కమింగ్ మూవీస్ పై అందరి దృష్టి పడింది. కానీ డాకు తర్వాత ఏ సినిమా చేస్తారన్న విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే బాబీ.. ఇప్పుడు బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అందుకు గాను ఇప్పటికే వర్క్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలోనే అందుకు సంబంధించిన అనౌన్స్మెంట్ కూడా రానుందని సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నారని, ఆ తర్వాత క్యాస్టింగ్ కోసం సెర్చ్ చేస్తారని వినికిడి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి బాబీ బాలీవుడ్ డెబ్యూ నిర్మించనున్నారని సమాచారం. అయితే మాస్ ఎంటర్టైనర్ లు తీయడంలో బాబీకి మంచి పట్టు ఉన్న విషయం తెలిసిందే. దీంతో తన బాలీవుడ్ డెబ్యూ కోసం ఎలాంటి స్క్రిప్ట్ రాసుకుంటున్నారనేది ఆసక్తిగా మారింది. అదే సమయంలో చిరంజీవితో బాబీ మరో సినిమా చేస్తారని టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి విశ్వంభర తర్వాత బాబీతో చిరు మరోసారి వర్క్ చేయాల్సి ఉందట. కానీ స్క్రిప్ట్ రెడీ కాకపోవడంతోనే సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి మెగాస్టార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే చిరు- అనిల్ మూవీ స్టార్ట్ కానుందని వినికిడి.

## 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న
# శంకరాభరణం



తెలుగు సినిమా కీర్తి కెరటాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కళాత్మక దృశ్య కావ్యం,శంకరాభరణంచిత్రం విడుదలయ్యి నేటికి 45 సంవత్సరాలు పూర్తయ్యింది. ఫిబ్రవరి 2 , 1980 వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో విడుదలయ్యింది . కళా తపస్వి శ్రీ కే.విశ్వనాథ్ దర్శకత్వంలో , పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ పతాకం పై శ్రీ ఏడిద నాగేశ్వరరావు - ఆకాశం శ్రీరాములు నిర్మించారు . ఈ చిత్రం ఇక్కడ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా, పక్క రాష్ట్రాలైన తమిళనాడు , కర్ణాటక కేరళ ల్లో కూడా అఖండ విజయం సాధించి, అప్పట్లోనే పాన్ ఇండియా మూవీగా నిలచ్చి , అమెరికా లో కూడా రెగ్యులర్ థియేటర్స్‌లో విడుదలైన మొట్ట మొదటి చిత్రం ఇదే. అలాగే ప్రపంచ నలు మూలల్లో ఎన్నో దేశాల్లో విడుదలయ్యి, తెలుగు సినిమా సత్తా ఏంటో చూపించింది ఈ చిత్రం. ఆ రోజుల్లో ఎవరి నోట విన్నా శంకరాభరణం గురించే ప్రస్తావన. శాస్త్రీయ సంగీతానికి ఆదరణ కరువైన రోజుల్లో, ఈ చిత్రం విడుదల తరువాత ఎంతో మంది శాస్త్రీయ సంగీతం నేర్చుకోవటం మొదలుపెట్టారు . ప్రతి తెలుగు వాడు మా సినిమా అని గర్వంగా చెప్పుకొనేవారు. ఇక అవార్డుల విషయానికి వస్తే , జాతీయ అవార్డుల్లో కళాత్మక విలువలు , వినోదాత్మకం తో కూడిన జన రంజక చిత్రంగా స్వర్ణ కమలం అందుకుంది. తెలు గులో స్వర్ణ కమలం అందుకున్న తొలి తెలుగు చిత్రం కూడా ఇదే. అలాగే గాయకులు శ్రీ ఎస్.పీ. బాలసుబ్రహ్మణ్యం కు ఉత్తమ నేపథ్య గాయకునిగా తొలి సారి జాతీయ అవార్డు , శ్రీమతి వాణి జయరాం కు ఉత్తమ గాయకురాలు గా , శ్రీ కే.వి.మహదేవన్ ఉత్తమ సంగీత దర్శకునిగా జాతీయ అవార్డులు అందుకున్నారు .

# పట్టుదల సెన్సార్ పూర్తి



అగ్ర కథానాయకుడు అజిత్కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం విడాముయర్చి. పట్టుదల అనే టైటిల్తో తెలుగులో విడుదల చేస్తున్నారు.

ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్గా రిలీజ్ అవుతోంది.

ఇప్పటికే పట్టుదల సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్కు ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ నుంచి యూ/ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇక ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న గ్రాండ్గా రిలీజ్ చేసేందుకు మేకర్లు రెడీగా ఉన్నారు. ఇప్పటికే ఈ మూవీ మేకింగ్, టెక్నికల్ స్టాండర్డ్స్ గురించి ఫిల్మ్ సర్కిళ్లలో హాట్ టాపిక్గా మారిన సంగతి తెలిసిందే. ఈ సినిమాను తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్, సీడెడ్లో శ్రీలక్ష్మి మూవీస్ రిలీజ్ చేస్తున్నారు. ఓంప్రకాష్ విజువల్స్, యంగ్ మ్యూజిక్ సెన్సేషన్, రాక్స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం ఈ చిత్రానికి హైలెట్ కానుంది. ఈ చిత్రానికి ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్గా వర్క్ చేశారు

# 'సంక్రాంతికి వస్తున్నాం' నా కెరీర్‌లో ఓ మిరాకిల్ : అనిల్ రావిపూడి



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించారు.

డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఆడియన్స్ లేకపోతే ఈ విజయాన్ని మేము ఊహించలేము. ఎర్లీ మార్నింగ్ షోస్ కి ఫ్యామిలీస్ తో కలిసి సినిమా చూశారంటే మామూలు విషయం కాదు. ఇలాంటి అద్భుతాలు చూస్తూ ఎంజాయ్ చేయడమే. నా కెరియర్ లో ఇది ఒక మిరాకిల్. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నాను. ఈ సినిమా సక్సెస్ లో మేజర్ క్రెడిట్ వెంకటేష్ గారికి దక్కుతుంది. ఆయన సపోర్ట్ ని మర్చిపోలేను. మీనాక్షి చౌదరి ఐశ్వర్య కూడా చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో పాటు ప్రమోషన్స్ లో కూడా చాలా హెల్ప్ చేశారు. సినిమా టీమ్ అందరికీ పేరుపేరునా థాంక్యూ నిర్మాత హ్యాపీగా ఉండాలనే టార్గెట్ పెట్టుకుని సినిమాను తీస్తుంటాను. ఇప్పటివరకు ఎనిమిది సినిమాలు చేస్తే ఆరు సినిమాలు రాజు గారితో చేశాను. ఎస్విసి బ్యానర్ ఎన్నో గొప్ప సినిమాలు తీసిన బ్యానర్. ఆ బ్యానర్ కొన్ని జనరేషన్స్ ఉండాలి, ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్స్ ఈవెంట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్స్ కి వచ్చిన నెంబర్స్ అన్ని చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సంవత్సరం సంక్రాంతి డిస్ట్రిబ్యూటర్స్ కి మెమరబుల్ అయింది. ఈ సినిమా ద్వారా నేనెప్పుడూ వినలేను, చూడలేనేమో అనుకునే రెండు జరిగాయి.ఆరు రోజుల్లో 100 కోట్లు షేర్ కొట్టింది. రీజనల్ ఫిలిం కి చూడలేనేమో అనుకున్న 300 గ్రాస్ నెంబర్ చూడబోతున్నాను. చాలా హ్యాపీగా ఉంది అన్నారు.

# డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్ డ్యాన్స్ షో




డ్యాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఓహా ఓటీటీలో ప్రీమియర్ కు రెడీ అవుతోంది. ఈ షో కు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్ లు గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్ లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. ఈ నేపథ్యంలో డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ప్రెస్ మీట్ ను ఈరోజు హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ - డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో మీకు తెలుసు. ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఫరియా అబ్దుల్లా హోస్ట్ గా చేస్తుండటం హ్యాపీగా ఉంది. శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ మీకు ఓవరాల్ ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుంది.

# క్రైమ్ థ్రిల్లర్ అసుర సంహారం షూటింగ్ స్టార్ట్



క్రైమ్, సస్పెన్స్, త్రిల్లర్ చిత్రాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలని చూసేందుకు ఆడియెన్స్ ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలో 750 చిత్రాలకు పైగా నటించి మెప్పించి తనికెళ్ల భరణి ప్రస్తుతం ప్రధాన పాత్రలో అసుర సంహారం అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీని శ్రీ సాయి ప్రవర్తిక బోయళ్ళ సమర్పణలో శ్రీ సాయి తేజో సెల్యూలాయిడ్స్ బ్యానర్ మీద సాయి శ్రీమంత్, శబరిష్ బోయెళ్ళ నిర్మించనున్నారు. ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం ఇలా అన్నింటిని కిషోర్ శ్రీకృష్ణ హ్యాండిల్ చేయనున్నారు. అసుర సంహారం సినిమాలో తనికెళ్ల భరణితో పాటుగా.. మిధున ప్రియ ప్రధాన పాత్రలో నటించనున్నారు. విలేజ్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## పీసీ రెమ్యూనరేషన్ తెలిస్తే
# మతి పోవాల్సిందే?



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి కాంబోలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ప్రపంచాన్ని చుట్టేసే సాహస ప్రయాణంగా, అటవీ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతున్న మహేష్బాబు 29 ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు గత ఏడాది చివర్లో చాలా సీక్రెట్ గా జరిగాయి. రీసెంట్ గా మహేష్ బాబు పాస్ పోర్ట్ ను స్వాధీనం చేసుకున్నట్లు అర్థం వచ్చేలా, రాజమౌళి వీడియోను షేర్ చేయడంతో షూటింగ్ కూడా మొదలు పెట్టినట్లు క్లారిటీ వచ్చేసింది. అయితే భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఆ మూవీకి సంబంధించి ఎలాంటి లీకులు లేకుండా జక్కన్న ఎంతో జాగ్రత్త పడుతున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. మహేష్ బాబు, ప్రియాంక చోప్రా కాకుండా సినిమాలో నటించే వాళ్ల వివరాలు కూడా బయటకు రావడం లేదు. ప్రియాంక పేరు అధికారికంగా ప్రకటించకపోయినా.. రాజమౌళి పోస్టుకు ఆమె పెట్టిన కామెంట్ తో అందరికీ క్లారిటీ వచ్చేసింది. రాజమౌళి షేర్ చేసిన పాస్ పోర్ట్ వీడియోకు ఫైనల్లీ అంటూ ప్రియాంక కామెంట్ పెట్టిన విషయం తెలిసిందే. అయితే కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. మహేష్బాబు 29 ప్రాజెక్ట్ కు గాను ప్రియాంక.. రూ.30 కోట్ల రెమ్యునరేషన్ అందుకోనున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రియాంక అత్యధిక పారితోషికం తీసుకుంటున్న భారతీయ నటిగా రికార్డు సృష్టించిందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. నిజానికి హాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రియాంక.. 10 ఏళ్ల నుంచి బాలీవుడ్ కు దూరంగా ఉంది. చివరిగా 2015లో బాజీరావ్ మాస్తానీతో సందడి చేసింది. కానీ ఆమెకు ఇక్కడ సూపర్ స్టార్ డామ్, ఇంటర్నేషనల్ లెవెల్ లో క్రేజ్ మాత్రం ఉంది. కానీ మహేష్ ఫ్యాన్స్.. ఆమె హీరోయిన్‌గా తీసుకోవడం అవసరమా అని ఇప్పటికే జక్కన్నను ప్రశ్నిస్తున్నారు.

# అనిర్వేష్ పోస్టర్




గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా రాంపప్రసాద్, జెమినీ సురేష్ , కిరీటి , సాయి ప్రసన్న ,సాయి కిరణ్ , నజియా ఖాన్ , అద్వైత చౌదరి తదితరులు నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం / అనిర్వేష్. త్వరలో ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది, ఈ సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి పట్నాయక్ చేతుల మీదగా ఫిలిం ఛాంబర్ లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్.పి.పట్నాయక్ మాట్లాడుతూ అద్భుతమైనటువంటి స్క్రీన్ ప్లే తో రూపొందిన / అనిర్వేష్ చిత్రం కచ్చితంగా మంచి హిట్ సాధిస్తుంది. కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కించడం చాలా ఆనందమని కొనియాడారు. నిర్మాతలు మాట్లాడుతూ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ ఎడిటింగ్ అని లింక్డ్ స్క్రీన్ ప్లే అనే ఫిలిం టెక్నీక్ తో ఎడిటర్ హేమంత్ నాగ్ కొత్త తరహా ఎడిటింగ్ ని ప్రేక్షకులకు అందిస్తున్నాము అన్నారు. ఒక మిమిక్రీ ఆర్టిస్ట్ జీవితం లో జరిగిన ఇబ్బందులని తనకు తెలిసిన కళతో ఎలా ఎదుర్కొని పరిష్కరించాడు అనేది దర్శకుడు ఆసక్తిగా తెరకెక్కించారని, మా బ్యానర్లో రాబోతున్న / అనిర్వేష్ చిత్రం ప్రేక్షకులకు కొత్త ఫీల్ ఇస్తుంది అని అన్నారు.

# సూర్యాపేట్ జంక్షన్ ట్రైలర్ లాంచ్



కొత్తగా మా ప్రయాణం చిత్రంలో హీరోగా నటించిన ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా నటించిన మూవీ సూర్యాపేట్ జంక్షన్. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు, నిర్మించిన ఈ చిత్రానికి రాజేష్ నాదెండ్ల దర్శకత్వం వహించాడు. ఈశ్వర్, నైనా సర్వర్, అభిమన్యు సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ... ఈ సినిమాకు కథ నేనే రాశాను. సూర్యాపేట పరిసరాల్లో జరిగే కథ. గవర్నమెంట్ నుంచి ఉచితాలు తీసుకోవడం వల్ల ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుంటున్నారో తెలిపే సబ్జెక్టు ఇది. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా సహజంగానే ఉంటాయి. 4 పాటలు ఉన్నాయి. కథను డైరెక్టర్ రాజేశ్ గారు చాలా బాగా తెరకెక్కించారు. మీరందరూ అదరిస్తారని ఆశిస్తున్నాను. అని అన్నారు. ప్రోడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... మా హీరో ఈశ్వర్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్. మా హీరో కథకి పూర్తి న్యాయం చేశాడు. కన్నడ, మలయాళం చిత్రాలలో హీరోయిన్ గా నటించిన నైనా సర్వర్ కి ఇది తెలుగులో మొదటి సినిమా. అయినప్పటికీ చాలా చక్కగా నటించింది. గబ్బర్ సింగ్ ఫేమ్ అభిమన్యు సింగ్ విలన్ రోల్ ఈ సినిమాకు కీలకం. ఇంకా చమ్మక్ చంద్ర, భాషా, లక్ష్మణ్ సంజయ్ (బలగం ఫేమ్) హరీష్ చాలా మంది ఈ సినిమాలో చాలా చక్కగా నటించారు. రోషన్ సాలూరి, గౌర హరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో ఉన్న మూడు పాటలు, ఒక ఐటమ్ సాంగ్ ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తాయి అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.